# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888


## పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -74 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 3 జులై 2026




# వీబీజీరాంజీతో గ్రామాభివృద్ధి

## ఆంధ్రప్రదేశ్ వేదికగా అమలులోకి

**- తొలి కార్యక్రమంగా ఫారం పాండ్ కి శంకుస్థాపన చేసిన కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**





**రైల్వే కోడూరు జులై 02 (రిపబ్లిక్ న్యూస్):**
వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్‌చట్టం ఆంధ్రప్రదేశ్ వేదికగా జాతీయ స్థాయిలో అమలులోకి వచ్చింది. తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం పరిధిలోని ముక్కావారిపల్లెలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి చేతుల మీదుగా ఫారం పాండ్ కు శుంకుస్థాపన చేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వీబీ జీ రాం జీ చట్టంలో గ్రామీణాభివృద్ధి, గ్రామీణ ప్రజల అభివృద్ధితోపాటు రైతుల కోసం ప్రత్యేక కార్యాచరణ ఉంటుందని తెలిసేలా ఈ పంట కుంట తవ్వకం పనులకు శ్రీకారం చుట్టారు.మిగతా 2లో...

## పవన్ సారథ్యంలో గ్రామాల రూపురేఖలు మారుస్తాం : సీఎం చంద్రబాబు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చేస్తామని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో సుమారు రూ. 11,000 కోట్లకు పైగా నిధులతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో 125 రోజుల పనిదినాలు కల్పించి, రహదారులు, డ్రైనేజీలు, కాలువలు వంటి శాశ్వత ఆస్తుల కల్పనకు శ్రీకారం చుడతామని ఆయన ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకమైన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్' (వీబీ జీ రామ్ జీ) ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు.

## గ్రామీణాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలుపుతాం

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



భవిష్యత్తు భారతదేశం కేవలం నగరాల అభివృద్ధిలోనే లేదు.. సంపన్నమైన, సమ్మిళిత అభివృద్ధి కలిగిన గ్రామాల్లో ఉంది. గ్రామీణ భారతానికి కొత్త శక్తినిచ్చేలా "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ" (వీబీజీరాంజీ) పథకం నూతనంగా సేవలు అందించనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, భవిష్యత్తుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎనలేనిది. దేశంలో వి బి జి రామ్ జి నిధుల కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం తృతీయ స్థానం కల్పించడం కేంద్రం అందిస్తున్న సహకారానికి మచ్చుతునక అని అన్నారు.

## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

**అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు స్థిరంగా కొనసాగడమే ఇందుకు కీలకం**

**పాత నిల్వలు అధిక ధరకు కొన్నందున కంపెనీలకు భారీ నష్టాలు**

**ఇప్పటికే పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 తగ్గించిన నయారా ఎనర్జీ**


2లో.

## సీఎం రక్షణ వల్లే దోషులు తప్పించుకుంటున్నారు

**ఆత్మహత్య చేసుకున్న దళిత యువకుడు క్రాంతి కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన జగన్**

**పోలీసు వేధింపుల వల్లే క్రాంతి మృతి చెందాడని ఆరోపణ**



**విజయవాడజులై 02 (రిపబ్లిక్ న్యూస్):**
విజయవాడలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న దళిత యువకుడు క్రాంతి కుమార్ కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ గురువారం పరామర్శించారు. క్రాంతి కుమార్ భార్య, పిల్లలు, తండ్రిని ఓదార్చిన జగన్, వారికి న్యాయం జరిగే వరకు తమ పార్టీ అండగా నిలిచి పోరాడుతుందని భరోసా ఇచ్చారు.మిగతా 2లో...

## ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే ఉమ్మడి లక్ష్యం

**భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం -జపాన్ ప్రధాని సనాయె తకాయిచి**

**ఢిల్లీలో మోడీతో ద్వైపాక్షిక సమావేశం -ఇరుదేశాల మధ్య పలు కీలక అవగాహనా ఒప్పందాలు**



**న్యూఢిల్లీ జులై 02 (రిపబ్లిక్ న్యూస్):**
భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు పడ్డాయి. భారత ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు మూడు రోజుల అధికారిక పర్యటన కోసం భారత్‌కు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచి గురువారం ఢిల్లీలో ప్రధాని మోడీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహనా ఒప్పందాలుమిగతా 2లో...

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

### మాటల యుద్ధంతో వేడెక్కిన రాజకీయం

**అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు**

**గన్‌పార్క్ వద్దకు వచ్చిన మంత్రులు జూపల్లి, : పొన్నం, అడ్లూరి, అజహరుద్దీన్**

**తెలంగాణ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత గన్‌పార్క్‌కు వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతల యత్నం**

**హరీశ్‌రావు సహా పలువురి నాయకుల అరెస్టు**



**హైదరాబాద్‌జులై 02 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో రాజకీయం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో హైదరాబాద్ నగరం అట్టుడికింది. నాయకుల మధ్య మాటల యుద్ధం నేపథ్యంలో గురువారం హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రాష్ట్ర అప్పు, గురుకుల విద్యాసంస్థలమిగతా 2లో...

## ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త

**శ్రీసిటీలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్**

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని ఉద్ఘాటన**

**వర్సిటీ ద్వారా 75 వేల ఉద్యోగాలను సృష్టిస్తామని వెల్లడి**

**పెట్టుబడిదారులకు 3ూ మోడల్‌తో పూర్తి భరోసా ఇస్తున్నామని వివరణ**



2లో.

## వీబీజీరాంజీ లో చేరుతున్నాం

**అభ్యంతరాలపై సుప్రీంకు వెళ్తాం**

**స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం**

**టీచర్లు, సిబ్బందికి కూడా అక్కడే భోజనాలు**

**కొత్త సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టులకు ఆమోదం**

**'మూసీ' ఫేజ్'1కు త్వరలో టెండర్లు.. దానికోసం**

**రూ.7345 కోట్లకు పరిపాలనా అనుమతులు**

**గోదాములు, 'జవహర్ నవోదయ' కోసం భూముల కేటాయింపులు**

**సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు**



2లో.

# వీబీజీరాంజీతో గ్రామాభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి**

పంచాయతీపాలనలో ఆంధ్రప్రదేశ్ అద్భుత విజయాలు అనంతరం వీబీ జీ రాం జీ పథకం కింద కలప ఉత్పత్తి చేసే టేకు, మద్ది, వేప, యూకలిప్టస్ తదితర 10 రకాల మొక్కలను శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారు, శ్రీ చంద్రబాబు నాయుడు గారు, శ్రీ పవన్ కళ్యాణ్ గారు, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా నాటారు. పచ్చదనం పెంపుతో పర్యావరణ పరిరక్షణతోపాటు పంచాయతీల ఆదాయం పెంచేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణలో కలప ఉత్పత్తి, వుడ్ బ్యాంకుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రివర్యులకు తెలియజేశారు. అనంతరం సభా ప్రాంగణానికి సమీపంలో ఏర్పాటు చేసిన మ్యాజిక్ డ్రెయిన్ నమూనాను చూపించి ఆ కాన్సెప్ట్ ను శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారికి వివరించారు. మురుగునీటి నిర్వహణలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన వినూత్న ఆవిష్కరణ అయిన ఈ మ్యాజిక్ డ్రెయిన్ మొత్తం మూడు లేయర్లలో నిర్మాణాన్ని ప్రదర్శించారు. మ్యాజిక్ డ్రెయిన్లలో ఎర్త్ వర్క్, మొదటి



లేయర్ లో 30 సెంటీమీటర్ల మందంతో వేసిన 100 ఎంఎం కంకర, రెండో లేయర్ లో వేసిన 40 ఎంఎం కంకర, మూడో లేయర్ లో వేసిన 20 ఎంఎం కంకరతో నింపనున్నట్టు తెలిపారు. మ్యాజిక్ డ్రెయిన్ పని తీరుని వివరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాధించిన విజయాల సమాహారంతో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని తిలకించారు. మోడల్ పంచాయతీలు, జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పంచాయతీలు, జియో ట్యాగింగ్ వంటి పారదర్శక విధానాలతో సాధించిన ప్రగతిని అతిధులంతా వీక్షించారు. అనంతరం వేదిక మీద ఏర్పాటు చేసిన వీబీ జీ రాంజీ శిలాఫలకాన్ని శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారు ఆవిష్కరించారు. లబ్దిదారులైన ఉపాధి శ్రామికులకు వీబీ జీ రాం జీ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారి చేతుల మీదుగా ఓపీఈడీ బుక్ లెట్ ను ఆవిష్కరించారు. పోర్టల్ ను శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ కమలేష్ పాశ్వాన్ గారు, సమాచార ప్రసార, గ్రామీణాభివృద్ధి శాఖల సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారు, రాష్ట్ర మంత్రులు శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు, శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు, రైల్వే కోడూరు శాసన సభ్యులు శ్రీ అరవ శ్రీధర్ గారు, కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ రోహిత్ కన్సాల్ గారు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే గారు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీ కృష్ణ తేజ గారు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

**మొదటిపేజీ తరువాయి**

టెండర్లలో అవినీతి అంశాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటలు తీవ్ర దుమారం రేపాయి. రైతాంగానికి ప్రభుత్వం చేసిన సంక్షేమంపై చర్చకు సిద్ధమా? అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన విషయం తెలిసిందే. ఆ సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. తాను చర్చకు సిద్ధమనీ, స్థలం, తేదీ చెప్పాలని ప్రతి సవాల్ విసిరారు. రాష్ట్ర అప్పు రూ. 3.50 లక్షల కోట్లని ప్రకటించారు. దీనిపై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర అప్పులపై గణాంకాలతో సహా చెప్పేందుకు బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌కు గురువారం ఉదయం 11 గంటలకు వస్తానని అన్నారు. ఇంకోవైపు గురుకుల విద్యాసంస్థల టెండర్లలో రూ.రెండు వేల కోట్ల కుంభకోణం జరిగిందంటూ మాజీమంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు.

దీన్ని సవాల్ చేస్తూ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అజహరుద్దీన్ గురువారం ఉదయం 10 గంటలకే గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఇదే సమయంలో తెలంగాణ భవన్‌కు కేటీఆర్, హరీశ్‌రావు వచ్చారు. అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల టెండర్లలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. పూర్తి వివరాలతో ఇక్కడికి వచ్చామని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కాకుండా మాజీమంత్రి హరీశ్‌రావు గన్‌పార్క్ వద్దకు రావాలని సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు గన్‌పార్క్ వద్దకు వచ్చేందుకు యత్నించారు. కారులో కూర్చొగానే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మంత్రులేమో రమ్మంటారు, పోలీసులేమో గన్‌పార్క్ వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారని హరీశ్‌రావు విమర్శించారు. అదే సమయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్‌లకు ఆయన ఫోన్ చేశారు. వారు లిఫ్ట్ చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. కారులో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో దిగి నడుకుంటూ వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు హరీశ్‌రావు, ఇతర నాయకులను అడ్డుకుని అరెస్టు చేశారు. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు



తరలించారు. హరీశ్‌రావును మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, పి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఇంకోవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్ వద్ద కేటీఆర్ వేచి చూశారు. అయితే జూపల్లి కృష్ణారావు గన్‌పార్క్ వద్దకు వెళ్లారు. గన్‌పార్క్ వద్దకు రావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్ అక్కడికి వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. నా మాటలకు కట్టుబడి ఉన్నా : జూపల్లికేసీఆర్ హయాంలో రాష్ట్ర అప్పులపై తన మాటలకు కట్టుబడి ఉన్నానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ. 7.30 లక్షల కోట్లని వివరించారు. ఈ అప్పునకు సంబంధించిన గణాంకాలు తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. గురుకుల టెండర్లలో అవినీతి జరగలేదు : అడ్లూరి, పొన్నంగురుకుల విద్యాసంస్థల టెండర్లలో అవినీతి జరగలేదని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ అన్నారు. అవినీతి జరిగినట్టు నిరూపిస్తే దేనికైనా రెడీ, అవసరమైతే మంత్రి పదవులకు రాజీనామా చేస్తామని చెప్పారు. నిబంధనల ప్రకారమే టెండర్ల ప్రక్రియను అధికారులు నిర్వహించారని వివరించారు. దీన్ని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారిక కార్యక్రమాల్లో ఉండగా ఫోన్ కాల్‌కు స్పందించలేదనీ, పిరికివాళ్లమని అనడం హాస్యాస్పదమని చెప్పారు. సీఎంకు దమ్ముంటే అసెంబ్లీ సమావేశాలు పెట్టాలి : కేటీఆర్ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తొడగొట్టి తోకముడిచారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్‌లో కుర్చీ వేసి మూడు గంటలు వేచి చూసినా రాకుండా పారిపోయారని విమర్శించారు. తాము గన్‌పార్క్ వెళ్లకుండా పోలీసులతో అడ్డుకుని డ్రామాలు ఆడారని అన్నారు. తమతో చర్చించే దమ్ము వారికి లేదన్నారు. హరీశ్‌రావు, ఇతర నేతల్ని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమస్యలపై చర్చించే దమ్ముంటే వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను పెట్టాలని డిమాండ్ చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు సహించబోరని అన్నారు. జూపల్లి రాజీనామా చేయాలి : హరీశ్‌రావుఈ ప్రభుత్వం సవాళ్లు చేసి చివరకు తోకముడిచిందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు.

మంత్రులు గోల్ కొడతామనుకుని సెల్ఫ్ గోల్ కొట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.ఎనిమిది లక్షల కోట్ల అప్పు అయ్యిందని ఆరోపిస్తూ తెలంగాణ భవన్‌కు వస్తానని సవాల్ విసిరారని అన్నారు. కేటీఆర్, తాను తెలంగాణ భవన్‌లో ఉంటే చర్చకు రాలేదన్నారు. పాలమూరు పౌరుషం ఉంటే జూపల్లి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిన్న రూ.ఎనిమిది లక్షల కోట్లనీ, ఇప్పుడు రూ.ఏడు లక్షల కోట్ల అప్పు అంటున్నారని విమర్శించారు. గురుకుల టెండర్లలో అవకతవకలు జరిగాయన్నారు. అవినీతి చేసినందుకే పోలీసులను అడ్డుపెట్టుకుని మంత్రులు తప్పించుకున్నారని అన్నారు. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ వద్ద మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడూతూ రాష్ట్రంలో సర్కారు నడవడం లేదనీ, సర్కర్ నడుపుతున్నారని విమర్శించారు.

# వీబీజీరాంజీ లో చేరుతున్నాం

## సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

**హైదరాబాద్, జులై 02 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 7,345కోట్లతో మొదటి దశ పనులు చేపట్టనున్నారు. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన అభ్యంతరాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం తీసుకుంది. కేబినేట్ వివరాలను మంత్రులు పొంగులేటి , సీతక్కలు వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా తొలగించారని మండిపడ్డారు. దీని స్థానంలో విబిజిరామ్ పథకం తేవడం దుర్మార్గమని అన్నారు. విధిలేని పరిస్థితిలో దీనిని ఆమోదిస్తూనే, దీనిపై న్యాయపోరాటం చేయాలని కేబినేట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా అమల్లోకి తెచ్చిన 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై రాష్ట్ర మంత్రివర్గం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఇది ఫెడరల్ , రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసులపై చర్చించారు. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి మార్పులు చేయవద్దని గత జనవరిలోనే అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, మరోసారి కేంద్రానికి నిరసన తెలపాలని నిర్ణయించారు. అయితే, ఇతర రాష్ట్రాలన్నీ దీనికి ఆమోదం తెలపడం, ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఈ చట్టాన్ని జులై 1 నుంచి రాష్ట్రంలో అమలు చేసేందుకు నోటిఫికేషన్ జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కానీ, ఈ నిబంధనలపై సుప్రంకోర్టులో న్యాయపోరాటం చేయాలని, పార్లమెంట్‌లోనూ కేంద్రాన్ని నిలదీయాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందించే అల్పాహారం, పాలు , మధ్యాహ్న భోజనాన్ని ఇకపై వారితో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి కూడా అందించాలని కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించే సంకల్పంతో పాటు, భోజన వితరణలో జవాబుదారీతనం పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల రాష్ట్రంలో దాదాపు లక్షన్నర మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, పాఠశాల సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది. కొత్తగా అందుబాటులోకి వస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో భారీ ఎత్తున నియామకాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. సనత్ నగర్, ఎల్.బి.నగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రులతో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా మొత్తం 6,278 డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్ పోస్టులు, 4,235 ఔట్ సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. ఈ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని, ఇక్కడ అందించే వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు కూడా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఫేజ్-ఎ పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. తొలి దశలో హిమాయత్ సాగర్ నుంచి ఈసా, ఉస్మాన్ సాగర్ నుంచి మూసా ప్రవాహాలు ప్రారంభమయ్యే చోటు నుంచి బాపూఘాట్ వరకు 21 కిలోమీటర్ల పొడవునా అభివృద్ధి పనుల కోసం రూ. 7,345.12 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పనులు , నిర్వహణ కోసం నూతనంగా 147 పోస్టుల సృష్టికి, అలాగే ఇతర శాఖల నుంచి అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు అంగీకారం తెలిపారు. నిత్యావసర వస్తువుల గోదాముల నిర్మాణానికి గాను తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మార్కెట్ రేటు ప్రకారం భూములను కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికుంట గ్రామంలో 50 ఎకరాలు, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కాలపహాడ్ గ్రామంలో 10 ఎకరాల భూమిని కేటాయించనున్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలకు స్థలాలను కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లి గ్రామంలో 20.18 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19.12 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. అలాగే, జగిత్యాల జిల్లా చల్‌గల్ గ్రామంలో కొత్తగా కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని మంత్రివర్గం తీర్మానించింది.

గోదాములు, విద్యాలయాలు, సంస్థల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు 1.50 లక్షల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నుంచి, సిబ్బంది నుంచి ప్రభుత్వానికి అందిన విజ్ఞప్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం దీనిపై సానుకూలంగా స్పందించింది. ఉపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు, ఒత్తిడి లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని క్యాబినెట్ అభిప్రాయపడింది. తాజాగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అధికారికంగా ఆమోద ముద్ర వేశారు. విద్యార్థులతో పాటు ఒకే పంక్తిలో ఉపాధ్యాయులు కూడా భోజనం చేయడం వల్ల పాఠశాలల్లో సమానత్వం పెంపొందడమే కాకుండా, భోజనం నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడానికి వీలవుతుందని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు.

## సీఎం రక్షణ వల్లే దోషులు తప్పించుకుంటున్నారు

**మొదటిపేజీ తరువాయి**

అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్.. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందనడానికి క్రాంతి కుమార్ ఆత్మహత్యే నిదర్శనమని అన్నారు. "ఆత్మహత్య చేసుకునే ముందు క్రాంతి కుమార్ స్వయంగా సెల్ఫీ వీడియో తీసి, సీఐ నాగరాజు, ఇతర పోలీసుల వేధింపుల గురించి వివరించారు. అయినా ఇంతవరకు బాధ్యులపై చర్యలు తీసుకోలేదు" అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎనిమిదేళ్ల క్రితం నమోదైన చిన్న కేసుల కోసం గత మూడు నెలలుగా రోజూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వేధించడం వల్లే అతను ప్రాణాలు తీసుకున్నాడని ఆరోపించారు.

ముఖ్యమంత్రి నివాసానికి, డీజీపీ, హోంమంత్రి కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఈ ఘటన జరిగిందని జగన్ అన్నారు. "సీఐని కమిషనర్, కమిషనర్‌ను డీజీపీ, డీజీపీని ముఖ్యమంత్రి కాపాడుతున్నారు. ఇది ఒక ప్రొటెక్షన్ రాకెట్‌లా నడుస్తోంది" అని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు చేయకపోవడం దారుణమన్నారు. క్రాంతి కుమార్ కుటుంబానికి న్యాయపరమైన సహాయంతో సహా అన్ని విధాలా అండగా ఉంటామని జగన్ స్పష్టం చేశారు.

## ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే ఉమ్మడి లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

జరిగాయి. ఈ సందర్భంగా జపాన్ ప్రధాని సనాయె తకాయిచి మాట్లాడుతూ స్వేచ్ఛాయుత, సుసంపన్నమైన, నిబంధనల ఆధారిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణం భారత్, జపాన్ ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్, జపాన్ కూడా ఉన్నాయని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలను విశ్వసించే దేశాలుగా రెండు దేశాలు కలిసి అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థిక పురోగతి మరింత బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధాని మోడీ తనను 'అందమైన చెల్లెలు'గా సంబోధించడం సంతోషంగా అనిపించిందని తకాయిచి చెప్పారు. భారత్‌తో జపాన్‌కు ఉన్న ప్రత్యేక సంబంధాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని అన్నారు. ఇటీవల తాము నవీకరించిన "ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో-పసిఫిక్" ( ఎఫ్ ఓఐపీ) విధానానికి అనుగుణంగా భారత్‌తో వ్యూహాత్మక సహకారాన్ని మరింత విస్తరించేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు. రక్షణ రంగంలోనూ ఇరు దేశాల మధ్య సహకారం మరింత పెరగనుందని జపాన్ ప్రధాని తకాయిచి తెలిపారు. జపాన్ రక్షణ దళాలు, భారత నౌకాదళం కలిసి సంయుక్త విన్యాసాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. అలాగే ఈ ఏడాది ముగిసేలోపు భారత్- జపాన్ విదేశాంగ, రక్షణ మంత్రుల 2+2 సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ)లో భారత్ సభ్యత్వానికి జపాన్ మద్దతు కొనసాగుతుందని కూడా ఆమె స్పష్టం చేశారు. ఈ పర్యటనలో భాగంగా పలు కీలక రంగాల్లో అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. భారత భూగర్భ సర్వే సంస్థ, జపాన్ ఆర్గనైజేషన్ ఫర్ మెటల్స్ అండ్ ఎనర్జీ సెక్యూరిటీ మధ్య భూగర్భ శాస్త్రం, కీలక ఖనిజాల అన్వేషణలో సహకారానికి సంబంధించి అవగాహనా ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భవిష్యత్ అవసరాలకు కీలకమైన ఖనిజ వనరుల గుర్తింపు, అన్వేషణలో ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. అదే విధంగా ఔషధాలు, వైద్య పరికరాల రంగంలో సహకారం పెంపునకు మరో అవగాహన ఒప్పందం కుదిరింది.

అలాగే భారత భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ, జపాన్ ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల శాఖల మధ్య బ్యాటరీల తయారీ, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి సంబంధించి మరో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వాహనాల విస్తరణ, స్వచ్ఛ ఇంధన రంగానికి ఇవి దోహదపడనున్నాయి. ఇక సహకార మంత్రిత్వ శాఖ, పశుసంవర్ధక శాఖలతో కలిసి బయోగ్యాస్, సేంద్రీయ ఎరువుల ఉత్పత్తి, వినియోగాన్ని విస్తరించేందుకూ అవగాహనా ఒప్పందం కుదిరింది. అయితే ఇంధన భద్రత, గ్రామీణాభివృద్ధి, సుస్థిర రవాణా వ్యవస్థ అభివృద్ధికి ఈ సహకారం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ద్వైపాక్షిక సమావేశానికి ముందు జపాన్ ప్రధానికి రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం లభించింది. అధికారిక స్వాగత కార్యక్రమంలో ప్రధాని మోడీ తన మంత్రివర్గ సహచరులు, ఇతర ఉన్నతాధికారులను జపాన్ ప్రధానికి పరిచయం చేశారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ఇరు దేశాల ప్రతినిధి బృందాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. పరస్పర విశ్వాసం ఆధారంగా ఏర్పడిన ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్టు అధికారులు తెలిపారు.

## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

**న్యూఢిల్లీ జులై 02 (రిపబ్లిక్ న్యూస్):**

వాహనదారులకు ఊరటనిచ్చేలా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక సంకేతాలిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ప్రస్తుత స్థాయిలోనే స్థిరంగా కొనసాగితే, రాబోయే రెండు, మూడు నెలల్లో దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని ఆయన గురువారం వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలు గరిష్ఠంగా ఉన్న సమయంలో కొనుగోలు చేసిన నిల్వలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం వినియోగిస్తున్నాయని మంత్రి వివరించారు. దీనివల్ల జూన్ 30 నాటికి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై సుమారు రూ. 74,781 కోట్ల మేర నష్టాలను చవిచూశాయని పేర్కొన్నారు. ధరల తగ్గింపుపై ఇప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుందని, అదంతా ముడిచమురు ధరల స్థిరత్వంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఇదిలావుండగా, ప్రైవేట్ రంగ ఇంధన రిటైలర్ 'నయారా ఎనర్జీ' జూలై 1 నుంచి తన అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 చొప్పున తగ్గించింది. గత రెండేళ్ల కాలంలో చమురు ధరలు తగ్గడం ఇదే తొలిసారి. అలాగే, వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలను సైతం రూ. 183.50 మేర తగ్గించగా, గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదు. గత నాలుగేళ్లలో భారత్‌లో పెట్రోల్ ధరలు కేవలం 5.58 శాతం, డీజిల్ ధరలు 6.23 శాతం మేర మాత్రమే పెరిగాయని, అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాల్లో 20 శాతం, పొరుగు దేశాల్లో 35 శాతం వరకు పెరిగాయని మంత్రి గుర్తు చేశారు. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గించి ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12, డీజిల్ ధర రూ. 95.20 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

## ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త

### శ్రీసిటీలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్

**తిరుపతిజులై 02 (రిపబ్లిక్ న్యూస్):**

తమ ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా కఠినమైన బాస్ (టఫ్ బాస్) అని, ఆయన కన్న కలలను సాకారం చేసేందుకు తమను నిరంతరం పరుగులు పెట్టిస్తున్నారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలన్న బలమైన ఆకాంక్షతో ఆయన పనిచేస్తున్నారని, అందుకు అనుగుణంగా తామంతా అదే వేగంతో పనిచేయాల్సి వస్తోందని అన్నారు. గురువారం తిరుపతి జిల్లా శ్రీసిటీలో శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని (ఎస్ఐయూ) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ప్రభుత్వ దార్శనికతను, లక్ష్యాలను వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉన్నత శిఖరాలకు చేర్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "దేశ ఆర్థికాభివృద్ధిలో మన రాష్ట్రం ముందుండాలి. ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ 220 బిలియన్ డాలర్లుగా ఉంది. దీనిని 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లాలని కృతనిశ్చయంతో ఉన్నాం" అని ఆయన ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వస్తున్న నూతన విద్యా విధానం, స్టార్టప్ ఇండియా, వికసిత్ భారత్ వంటి కార్యక్రమాలు దేశ విద్యా వ్యవస్థలో గొప్ప మార్పులు తీసుకొస్తున్నాయని కొనియాడారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా రాష్ట్రాలను ప్రోత్సహిస్తున్నారని, ఒక రాష్ట్రం మంచి పని చేస్తే మిగతా రాష్ట్రాలు పోటీపడతాయని ఆయన నమ్ముతారని లోకేశ్ తెలిపారు.

**ఏపీ యువతకు వరం శ్రీసిటీ యూనివర్సిటీ**

శ్రీసిటీలో ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన వ్యవస్థాపకులు శ్రీని రాజు, రవీంద్ర సన్నారెడ్డిలను లోకేష్ అభినందించారు. ఇది కేవలం ఒక యూనివర్సిటీ ప్రారంభోత్సవం కాదని, ఉన్నత విద్యపై సరికొత్త ఆలోచనా విధానానికి పునాది అని అభివర్ణించారు.

"ఒక ఐడియాను వాస్తవరూపంలోకి తెచ్చిన శ్రీని రాజు గారికి నా అభినందనలు. ఇది ఆంధ్రప్రదేశ్ యువతకు ఒక పెద్ద గిఫ్ట్. ప్రస్తుతం 5,000 మంది విద్యార్థులతో ప్రారంభమవుతున్నా, భవిష్యత్తులో ఈ సంఖ్య కొన్ని రెట్లు పెరుగుతుందన్న నమ్మకం నాకుంది" అని ఆయన అన్నారు. కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాకుండా, సమాజంలో ఎలాంటి మార్పు తీసుకొస్తున్నామనే దానిపైనే యూనివర్సిటీల విలువ ఆధారపడి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశంలో ఉన్నత విద్యలో సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కి చెప్పారు. శ్రీసిటీ యూనివర్సిటీలో ప్రవేశపెట్టిన 'వర్క్-స్టడీ' మోడల్‌ను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. దీనిని తాను 'లెగ్' మోడల్ అని పిలుస్తానని, అంటే నేర్చుకుంటూ, సంపాదిస్తూ, పట్టభద్రులు కావడమని వివరించారు. "డిగ్రీ రాగానే చదువు ఆగిపోకూడదు. జీవితాంతం నేర్చుకోవడం అక్కడే మొదలవుతుంది.

# మైనారిటీ సంక్షేమం-సాధికారత న్యాయపాలనలో చారిత్రాత్మక పురోగతి

**మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి, జూలై 02 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "స్వర్ణాంధ్రప్రదేశ్2047" లక్ష్య సాధన దిశగా సంక్షేమం, సామాజిక న్యాయం, మైనారిటీల సాధికారత, పారదర్శక న్యాయపాలనకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ, శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.
గురువారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. గత రెండేళ్లలో మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, హజ్ సేవలు, డిజిటల్ పరిపాలన, న్యాయ సంస్కరణలు, కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, ఈ-కోర్టుల విస్తరణ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు.
2026-27లో కూడా మైనారిటీల సాధికారత, సమాన న్యాయం, నాణ్యమైన న్యాయపాలన, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు మరింత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పౌరుడికి న్యాయం, ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, 'స్వర్ణాంధ్రప్రదేశ్2047' విజన్ సాధనలో ఇదే దిశగా ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.

### మైనారిటీల సంక్షేమానికి రూ.16,147.23 కోట్ల భారీ బడ్జెట్
2024-25 నుండి 2026-27 వరకు మైనారిటీల సంక్షేమ శాఖకు రూ. 16,147.23 కోట్ల బడ్జెట్ కేటాయించగా, గత రెండేళ్లలో రూ. 9,759.70 కోట్లు వ్యయం చేయబడిందని మంత్రి తెలిపారు. ఇందులో మైనారిటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకు రూ. 4,850.91 కోట్లు నేరుగా ఖర్చు చేయడం జరిగిందన్నారు.

### ప్రజా సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి
ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా మైనారిటీ వర్గాలకు విస్తృత స్థాయిలో ప్రయోజనం చేకూరిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా 3.38 లక్షల మందికి రూ. 3,668.74 కోట్లు, తల్లికి వందనం కింద 92,105 కుటుంబాలకు రూ. 138 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ద్వారా 67,852 మంది విద్యార్థులకు రూ. 165 కోట్లు, దీపం-2 పథకం ద్వారా 12.66 లక్షల కుటుంబాలకు రూ. 221.36 కోట్లు అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్ సేవలో, మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్, ఇమామ్‌లు, మౌజన్లు, పాస్టర్ల గౌరవ వేతనాలు, పిఎంజెవికె, హజ్ యాత్ర, రంజాన్, హైటీ, మైనారిటీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాలకు నిధులు విడుదల చేయడంతో పాటు, సీఈడియం ద్వారా 10,543 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి మైనారిటీల సామాజిక, విద్యా, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదన్నారు.

### విద్య ద్వారా సాధికారతకు విశేష ప్రాధాన్యం
విద్యే మైనారిటీల సాధికారతకు ప్రధాన సాధనంగా భావిస్తున్న ప్రభుత్వం, "తాలిమ్-ఎ-హునర్" పథకం ద్వారా 250 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు రూ. 6 కోట్ల వ్యయంతో కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యను అందిస్తోందన్నారు. అలాగే టెట్ కు 4,300 మంది, డి ఎస్ సి -2025కు 1,780 మంది అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించగా, వారిలో 435 మంది కాల్ లెటర్లు పొందారన్నారు. అదేవిధంగా 350 మంది విద్యార్థులకు నీట్,ఎంసెట్ కోచింగ్, 7,000 మంది ఎస్ఎస్సి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉచిత వర్కుబుక్‌లు అందించడంతో పాటు, సిఈడిఎం ఆన్లైన్ స్టూడియో, మరియు సిఈడిఎం యాప్ ద్వారా ఆధునిక ఆన్‌లైన్ కోచింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

### వక్ఫ్ ఆస్తుల రక్షణలో చారిత్రాత్మక చర్యలు
వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, నిర్వహణలో ప్రభుత్వం కీలక విజయాలు సాధించిందన్నారు. 1,500 వక్ఫ్ సంస్థల సర్వేను పూర్తి చేయడంతో పాటు, 88 ఎకరాల వక్ఫ్




భూమిని ఆక్రమణదారుల నుంచి తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తొలిసారిగా 616.65 ఎకరాల వక్ఫ్ భూమికి తహసీల్దార్ల ద్వారా లీజు వేలం నిర్వహించగా, 5,028 వక్ఫ్ సంస్థల వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే వక్ఫ్ సంస్థల నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ. 5.74 కోట్లు విడుదల చేసి వాటి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.

### హజ్ యాత్రికులకు ఆదర్శవంతమైన సేవలు
హజ్ యాత్రికులకు అత్యుత్తమ సేవలు అందిస్తూ, హజ్-2025లో 1,630 మంది, హజ్-2026లో 1,990 మంది యాత్రికులు విజయవంతంగా యాత్ర పూర్తి చేసేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. విజయవాడ ఎంబార్కేషన్‌ను ప్రోత్సహిస్తూ 2025లో 72 మందికి రూ. 72 లక్షలు, 2026లో 331 మందికి రూ. 3.31 కోట్లు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, లగేజీ ఆలస్యమైన 177 మంది యాత్రికులకు రూ. 24.40 లక్షల నష్టపరిహారాన్ని విమానయాన సంస్థ ద్వారా ఇప్పించి యాత్రికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

### పీఎంజీవీకే,పీఎం వికాస్ ద్వారా మౌలిక వసతులు నైపుణ్యాభివృద్ధి
పిఎంజెవికె కింద రూ. 231 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టిన ప్రభుత్వం, 2026-27లో రూ. 1,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు అమలు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందన్నారు. తొలి విడతలో రూ. 101 కోట్లతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, 5 పాలిటెక్నిక్ కళాశాలలు, అనంతపురంలోని కేజీయన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు అదనపు భవనం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పీఎం-వికాస్ పథకం ద్వారా రూ. 10.60 కోట్లు సమీకరించి 1,500 మందికి నైపుణ్య శిక్షణ అందిస్తోందన్నారు.

### ఉర్దూ భాషాభివృద్ధి డిజిటల్ శిక్షణకు ప్రోత్సాహం
ఉర్దూ భాషాభివృద్ధికి ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో "ఆవో ఉర్దూ సీఖేన్" సమ్మర్ క్యాంపు, "సురూర్-ఎ-ఉర్దూ" మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా 36 కంప్యూటర్ శిక్షణా కేంద్రాల ద్వారా 8,080 మందికి శిక్షణ అందించడం జరిగిందన్నారు. అలాగే శిక్షణా కేంద్రాల ఆధునీకరణ కోసం 216 కంప్యూటర్ల కొనుగోలుకు రూ. 2.75 కోట్లు వ్యయం చేస్తూ డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

### మైనారిటీల సంక్షేమంలో సంస్థాగత బలోపేతం
వక్ఫ్ బోర్డు, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్లు, సభ్యులను నియమించామని తెలిపారు. శ్మశానవాటికలు, ఈద్గా స్థలాల కేటాయింపు, ప్రభుత్వ ఖాజీల నియామకం, పాస్టర్ల మ్యారేజ్ లైసెన్స్ చెల్లుబాటు గడువును 3 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంచే ఉత్తర్వులు జారీ చేశామని పేర్కొన్నారు.

### న్యాయపాలన బలోపేతానికి సంస్కరణలు
గత రెండేళ్లలో లా శాఖ వేగవంతమైన, పారదర్శకమైన న్యాయపాలన కోసం విస్తృత సంస్కరణలు అమలు చేయడం జరిగిందన్నారు. రూ. 216 కోట్లతో కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధికి అనుమతులు, 1,173 మంది మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు రూ. 46.92 కోట్ల ఆర్థిక సహాయం, న్యాయ మిత్ర పథకంలో స్టైఫండ్‌ను రూ. 5,000 నుంచి రూ. 10,000కు పెంపు, 19 చట్టాల సమీక్ష ద్వారా 16 చట్టాల్లో వివక్షాత్మక నిబంధనల తొలగింపు, ఆంధ్రప్రదేశ్ జన విశ్వాస్ చట్టం2026 రూపకల్పన, 10,750 ఫైళ్ల సకాల పరిష్కారం, అలాగే 70 చట్టాలు, 18 ఆర్డినెన్సుల రూపకల్పన, తెలుగు అనువాదం వంటి కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు.

### న్యాయవాదుల సంక్షేమం కోర్టుల బలోపేతం
న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, లా ఆఫీసర్ల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61 సంవత్సరాలకు, హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యుటీని రూ. 20 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచామన్నారు. అలాగే 263 మంది ప్రభుత్వ న్యాయాధికారులను నియమించి రూ. 31.58 కోట్ల గౌరవ వేతనాలు చెల్లించడంతో పాటు, 86 మంది ఏజీపి ల గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచడం జరిగిందన్నారు. స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ల గౌరవ వేతనం, భత్యాలు పెంచడంతో పాటు 216 పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి రూ. 5.91 కోట్లు కేటాయించామన్నారు. అదేవిధంగా ఈ-కోర్ట్స్ ప్రాజెక్ట్, కోర్టు నిర్వహణ, హైకోర్టు బలోపేతం కోసం మొత్తం 305 కొత్త పోస్టులను మంజూరు చేయడం జరిగిందన్నారు.

### 2026-27 లక్ష్యాలు
2026-27 సంవత్సరంలో మైనారిటీల సంక్షేమం, న్యాయపాలన, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వనుందన్నారు. పిఎంజెవికె కింద రూ. 1,000 కోట్ల అభివృద్ధి పనులు, రూ. 205 కోట్లతో సుమారు 30,000 మందికి నైపుణ్య శిక్షణ, సబ్సిడీతో స్వయం ఉపాధి, పీయం -వికాస్ ద్వారా 1,500 మందికి శిక్షణ, 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1,770 మంది సిబ్బంది నియామకం, కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలతో విద్య, డిజిటల్ నైపుణ్యాలు, న్యాయపాలన, మౌలిక వసతులు మరియు మైనారిటీల సాధికారతను మరింత వేగవంతం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో లా సెక్రటరీ జి. ప్రతిభాదేవి, మైనారిటీ సెక్రటరీ బి. శ్రీధర్ పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యం..

**జిల్లావ్యాప్తంగా రాత్రి వేళల్లో విజిబుల్ పోలీసింగ్**

**లాడ్జిల్లో ఆకస్మిక తనిఖీలు**
**ఏటీఎంల వద్ద గట్టి నిఘా**
**రోడ్డు ప్రమాదాల నివారణకు**
**"స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**
జిల్లాలో నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు రాత్రి వేళల్లో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు నేరాలను అరికట్టే దిశగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై కట్టుదిట్టమైన తనిఖీలు చేపడుతున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. కర్నూలు నగరంలో టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు ప్రత్యేక తనిఖీలు చేపట్టి పలు ప్రాంతాల్లో గస్తీ నిర్వహించాయి.
నగరంలోని లాడ్జిల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీసులు, ఏటీఎంల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అలాగే రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వాహనదారులకు విశ్రాంతి తీసుకుని సురక్షితంగా ప్రయాణించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా



అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని పోలీసులు కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 లేదా డయల్-100కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.




# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలి

**రాష్ట మంత్రి టీజీ భరత్ పిలుపు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**



రాష్ట్రంలో చేపడుతున్న ఎస్.ఐ.ఆర్ (ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమానికి ప్రజలందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు కులం, మతంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇది ప్రతి ఓటరికి సమానంగా వర్తించే ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రజలందరూ తమ ప్రాంతంలోని బూత్ లెవల్ అధికారులు (బి.ఎల్.ఓలు)కు అవసరమైన వివరాలను అందించి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ఏ ఒక్క కులానికి లేదా మతానికి మినహాయింపు కాదని, నిర్దిష్ట గడువులోగా ప్రతి ఓటరు తమ వివరాలను బి.ఎల్.ఓలకు సమర్పించాలని మంత్రి కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఈ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించి, సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి టీజీ భరత్ సూచించారు.

# హలహర్వి లో రైతు శిక్షణ కార్యక్రమం




**ఎమ్మిగనూరు, జులై, 02, (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో గురువారం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని హేమలత, నందవరం మండల వ్యవసాయ అధికారి సరిత ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో ఉండేకపోవొచ్చని అందుకు రైతు సోదరులు వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు ప్రత్యామ్నయ మార్గాలను అవలంబించాలని సూచించారు. పత్తి పంటను బెట్ట నుండి కాపాడుకునేందుకు యూరియా 10 గ్రా లేదా 15:15:15 మరియు 13:00:45,5గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని నవధాన్యాల సాగు ద్వారా భూసారాన్ని పెంచుకోవాలని తెలిపారు. మిశ్రకు పంటలు,అంతర పంటలు చేపట్టాలని,పంట మార్పిడి చేయాలని,వీటి వలన కలిగే లాభాల గురించి తెలిపారు. అనంతరం రైతులకు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఎం ఎర్రన్న,బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బోయ భీమయ్య,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మేరీ,బిజెపి కార్యకర్త అమృత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

**: చలసాని వెంకట రామారావు**

**విద్య కాషాయకరణ, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని పిలుపు**

**కర్నూలులో రెండో రోజు రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు కర్నూలు నగరంలోని టీజీఆర్ ఫంక్షన్ హాల్‌లో రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా "జాతీయోద్యమం వివిధ స్రవంతులు" అంశంపై సీపీఐ రాష్ట్ర నాయకుడు చలసాని వెంకట రామారావు, "విప్లవకర పార్టీ అవసరం పార్టీ నిర్మాణం" అంశంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రామాంజనేయులు శిక్షణ ఇచ్చారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలన నుంచి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలనే లక్ష్యంతో స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని పేర్కొన్నారు. విద్యార్థి, యువత నాయకత్వంతో దేశవ్యాప్తంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర




పోషించిందని వివరించారు.
నాటి పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కాషాయకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ దిశగా తీసుకెళ్తున్నాయని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చి కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, పుస్తకాల విక్రయాలు, ఇతర పేర్లతో విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.
విద్యా వ్యాపారానికి, ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు రోజుల శిక్షణ



తరగతుల్లో ప్రొఫెసర్లు, నాయకులు బోధించిన అంశాలను అధ్యయనం చేసి, రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టాలని విద్యార్థులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు, రాష్ట్ర కార్యదర్శి నాసర్ జీ, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సాబీర్, ఫణీంద్ర, మస్తాన్, కుళ్లాయిస్వామి, సాయికుమార్, నాగభూషణం, చలపతి, రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్లు యామిని, షణ్ముఖ ప్రియ, కర్నూలు జిల్లా అధ్యక్షుడు సోమన్న, జిల్లా నాయకులు రంగసామి, శరత్, వీరేష్, అశోక్, అభి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష

**అనంతపురం/గుంతకల్ జులై 02 (రిపబ్లిక్ న్యూస్ )**





గుంతకల్ మండలం కసాపురం గ్రామం లోని శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో భవిష్యత్తులో పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, కల్పించాల్సిన సౌకర్యాలపై గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి గారు ప్రత్యేక మాస్టర్ ప్లాన్ బృందంతో కలిసి ఆలయ ఆవరణాన్ని పరిశీలిస్తూ విస్తృతంగా చర్చించారు.
ఈ సందర్భంగా భక్తులకు మెరుగైన దర్శన సౌకర్యాలు, వాహన పార్కింగ్, తాగునీరు, విశ్రాంతి మండపాలు, పారిశుద్ధ్య సదుపాయాలు, క్యూ లైన్లు తదితర మౌలిక వసతుల ఏర్పాటుపై అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధికి కోట్లాది రూపాయలు విరాళంగా అందించిన దాతలు, భక్తులకు తగిన గౌరవం, ప్రత్యేక సౌకర్యాలు కల్పించే అంశంపై కూడా సమగ్రంగా చర్చించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ వైభవంతో సరికొత్త రూపును సంతరించుకోబోతోంది. ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో ఈ క్షేత్రం మరింత వైభవంగా భక్తులకు సేవలందించేలా రూపుదిద్దుకోనుందని గుమ్మనూరు నారాయణస్వామి గారు పేర్కొన్నారు. ఈ సమీక్షలో భాగంగా ఆలయ ఈవో మేడిపల్లి విజయరాజు మరియు ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జాతీయ వైద్యుల దినోత్సవం డాక్టర్ శాంతిప్రియకు ఘనంగా సన్మానం

**అనంతపురం/ గుత్తి, జూలై 02: (రిపబ్లిక్ న్యూస్)**



గుత్తి పట్టణంలోని కర్నూలు రోడ్డులో ఉన్న శాంతి ప్రియ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శాంతిప్రియ ని జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబా, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూలై 1న భారతదేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. రోగుల వ్యాధులను నిర్ధారించడం, చికిత్స అందించడం, అవసరమైనప్పుడు శస్త్రచికిత్సలు నిర్వహించడం, కోలుకునే వరకు వారికి అండగా నిలవడం వంటి అమూల్యమైన సేవలను అందిస్తున్న వైద్యులను గుర్తించి గౌరవించేందుకు ఈ దినోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ, డాక్టర్ శాంతిప్రియ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబా, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, వెంకట సుబ్బమ్మ, విజయలక్ష్మి, కృష్ణవేణి, హాస్పిటల్ సిబ్బంది మైను, లక్ష్మి, ఉమ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్వర్ణ గ్రామ అధికారి టీవీ భాస్కర్ నాయుడు ఆకస్మిక తనిఖీ




**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా స్వర్ణ గ్రామ అధికారి ఆకస్మాక తనిఖీ గురువారం రోజుఓర్వకల్లు మండలంలోని శకునాల బ్రాహ్మణపల్లి, కాల్వ, హుసేనాపురం ఓర్వకల్లు, నన్నూరు స్వర్ణ గ్రామ కార్యాలయాలను జిల్లా స్వర్ణ గ్రామ అధికారి టీవీ భాస్కర్ నాయుడు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ప్రభుత్వము ప్రజలకు అందచేయుచున్న వివిధ రకాల సేవలు ఎందు స్వర్ణ గ్రామ సిబ్బంది యొక్క పనితీరుపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయం సేకరించడం జరుగుతున్నదని అందులో స్వర్ణ గ్రామ సిబ్బంది కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరితో వినయపూర్వకంగా మాట్లాడి వారికి కావలసిన సేవలను అందజేస్తూ ప్రజల నుండి మంచి అభిప్రాయాన్ని పొందాలని సూచనలు జారీ చేయడం జరిగినది,అలాగే ఆయా సర్వేల యందు తక్కువగా ప్రగతి ఉన్న సిబ్బంది వారి యొక్క పనితీరు మెరుగుపరచుకొని నిర్ణీత కాలవ్యవధిలో సర్వేలు పూర్తి చేయవలెనని సూచనలు జారీ చేయడం జరిగినది అలాగే కాల్వ గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనలో భాగంగా ఇంటిలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను స్వచ్చరతం బండికి అందజేసి వారి ఇంటికి అవసరమైన గృహ వినియోగ వస్తువులను పరస్పర వస్తువు మార్పిడిలో తీసుకోవడము ప్రజలకు మంచి అవకాశం కల్పించబడినదని దానిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగినది, ఆయా సచివాలయాల యందు ౚ×= కింద ద్వారా సేకరించిన సమాచారము మరియు ఆన్లైన్ నందు నమోదు చేయు విధానాన్ని పరిశీలించి నిర్ణీత కాలవ్యవధిలో ఈ యొక్క ప్రక్రియను పూర్తి చేయుటకు ప్రతి ఒక్కరూ కష్టపడవలనని సూచనలు జారీ చేయడం జరిగినది ఈ యొక్క తనిఖీల ఎందు మండల స్వర్ణ గ్రామాధికారి సుధీర్ ఆయా స్వర్ణ గ్రామ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగినది

# వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు రైతులకు శిక్షణా కార్యక్రమం.

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**




వాతావరణ మార్పులను తట్టుకునే స్థిర వ్యవసాయ పద్ధతులు"జుశ్రీ చీఔశీ, కరువు, అకాల వర్షాలు, వడగాల్పులు వంటి వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించి, పంట నష్టం లేకుండా ఆదాయం కాపాడుకోవడం. నేల & నీటి యాజమాన్యం 1. భూసార పరీక్ష- సేంద్రియ కర్బనం పెంచితే కరువు తట్టుకుంటుంది. ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు. 2. బిందు సేద్యం/స్ప్రింక్లర్- పత్తి, మిరప, కూరగాయల్లో 40% నీరు ఆదా. సబ్సిడీ వివరాలు. 3. పంట కుంటలు, మల్చింగ్- ఎకరానికి ఒక కుంట. తేమ నిలవ ఉంచడానికి వరి గడ్డి/ప్లాస్టిక్ మల్చింగ్. 4. జీవామృతం, ఘనజీవామృతం- నేలలో సూక్ష్మజీవులు పెరిగి వేరు వ్యవస్థ బలంగాఉంటుంది. పంటల ప్రణాళిక 1. వాతావరణ పంటలు - కరువు వస్తే కంది, ఆముదం, కొర్ర, సజ్జ. వర్షం ఎక్కువైతే వరి బదులు మొక్కజొన్న. 2. విత్తనం ఎప్పుడు వేయాలి- 50-60ఎఎ వర్షం పడ్డాకే. ముందుగా వేసి నష్టపోవద్దు. 3. అంతర పంటలు పత్తి+కంది 8:1, వేరుశనగ+కంది 7:1. ఒక పంట పోయినా ఇంకోటి ఉంటుంది. 4. షార్ట్ డ్యూరేషన్ రకాలు- కంది LRG`41, 140 PRG 176 తక్కువ. కాబట్టి రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి తీయాలి అనవసరంగా ఎరువులు ఖర్చు, పురుగు మందులు ఖర్చు తగ్గించాలి తద్వారా వాతావరణ కాలుష్యం లేకుండా మనుషులు ఆరోగ్యంగా ఉంటారు ,ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా యెరువాక కేంద్రం కర్నూలు, శాస్త్రవేత్తలు శ్రీమతి శారదా దేవి కార్యక్రమ సమన్వయకర్త. బాలాజీ నాయక్ శాస్త్రవేత్త ప్రత్యేకంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో యూరియా అనవసరంగా పంటలకు ఎక్కువగా వాడకుండా, ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే ఎరువులు ఇస్తామని ఓర్వకల్లు మండల్ వ్యవసాయ అధికారి సూచించారు .

# ప్రతి ఒక్కరికి 125 రోజుల పని దినాలు




**మహానంది, జూలై 2, (రిపబ్లిక్ న్యూస్)**
గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఏటా 125 రోజులు పనికల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికాసిత్ భారత్ జి రాంజీ పథకాన్ని తీసుకొచ్చాయని ఏపీవో మల్లికార్జున, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఉపాధి కూలీలతో వికాసిత్ భారత్ జి రాంజీ పథకాన్ని ప్రారంభించారు. ఇకనుంచి వేతనాల్లో చెల్లింపుల్లో జాపం ఉండదు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# తమ్మడపల్లెలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ



**మహానంది, జూలై 2, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మహానంది తహశీల్లార్ పి. రమాదేవి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గురువారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, భూ హక్కుల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో గోశాలకు ఫ్యాన్లు బహుకరణ




**మహానంది, జూలై 2, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుడు గోశాలకు ఫ్యాన్లను విరాళంగా అందజేసినట్లు ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ కు చెందిన వేమవరపు వెంకట రవికుమార్ ఫ్యాన్లను భక్తితో సమర్పించినట్లు తెలిపారు. క్షేత్రంలోని గోశాల గోవులకు సంరక్షణ కోసం వినియోగిస్తున్నట్లు చెప్పారు.

# ఇక నుంచి ఉపాధి ...వీబీ-జీ-రామ్-జీ




**ఎమ్మిగనూరు, జులై, 02,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) లేదా వీబీ జీ రామ్ జీ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి,వ్యవసాయ శాఖ మంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,డా. చంద్రశేఖర్ పెమ్మసాని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి,కమలేష్ పాశ్వాన్ కేంద్ర సహాయ మంత్రి లు ప్రారంభిస్తున్న కార్యక్రమాన్ని నందవరం మండలం హాలహర్వి గ్రామంలో సచివాలయం నందు వీబీ-జీ-రామ్-జీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత,టెక్నికల్ అసిస్టెంట్ రాజు,టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న,బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బోయ భీమయ్య లు వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బుధవారం నుంచి 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్,అజీవిక మిషన్ గ్రామీణ్ (వీబీ-జీ-రామ్-జీ)'గా మారిందని అన్నారు. వీబీ-జీ-రామ్-జీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉండి ఉపాధి పనులకు వచ్చే ప్రతి కుటుంబానికి ఏటా 125 పనిదినాలు కల్పిస్తారని,రెండు వారాలకు ఒకసారి ఆన్లైన్ ద్వారా నగదు చెల్లిస్తారని,ఒకవేళ చెల్లింపుల్లో జాప్యం జరిగితే,ప్రత్యేక పరిహారం చెల్లిస్తారు. వీబీ-జీ-రామ్-జీ పథకంలో చేపట్టే పనులు జల సంరక్షణ పనులు,గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి,జీవనోపాధి కల్పించే పనులు,చెక్ డ్యాంల పూడికతీత,ఫీల్డ్ ఛానెళ్లు,ఇంకుడు కుంటలు,తదితర పనులు చేపట్టనున్నారని తెలిపారు. అనంతరం సచివాలయ ఆవరణంలో వారు చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అంజి,ఉపాధి శ్రామికులు,తదితరులు పాల్గొన్నారు

# విలేకరి వెంకట్, కుటుంబ సభ్యులపై వేధింపులు దాడులు అరికట్టాలి

## యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) డిమాండ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**




కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం సి. బెళగల్ మండలంలో ప్రజాశక్తి విలేకరి వెంకట్, ఆయన కుటుంబ సభ్యులపై జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న వేధింపులు, దాడులను వెంటనే అరికట్టాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ, విలేకరి వెంకట్ కుటుంబాన్ని రౌడీషీటర్ డానియేలు వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పోలీసు అధికారులు వెంటనే స్పందించి ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులను సమీకరించి ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని యుజెఎఫ్ నాయకులు హెచ్చరించారు.

# చిప్పగిరి లో వికసిత్ భారత్ జి రామ్ జి






**చిప్పగిరి, జూలై, 2,(రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు స్థానిక ఆర్బికే సెంటర్ నందు గురువారం వికసిత్ భారత్ జి రామ్ జి వీడియో కాన్ఫరెన్స్ ఎంపీడీవో అల్లా బకాస్ ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంలో 125 రోజులు ఉపాధి హామీ నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు చెల్లింపు ఆలస్య చెల్లింపులకు పరిహారం గ్రామసభ ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక వంటి ముఖ్య అంశాలు చర్చించారు, ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, ఏపీవో జుబేర్ అహ్మద్, ఏపీఎం నాగార్జున,డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, ఎంఈఓ రమాదేవి, ఎనర్జీఎస్ సిబ్బంది, అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడులో విబి జి రామ్ జీ పథకానికి శ్రీకారం చుట్టిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**పాములపాడు జూలై 2 రిపబ్లిక్ న్యూస్:-**
మండల కేంద్రమైన పాములపాడులోని, రైతు భరోసా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వికసిత్ భారత్ గ్రామ అభియాన్ (విభి జీరామ్‌జీ)' కార్యక్రమాన్ని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య వికసిత్ భారత్- గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ 125 రోజుల ఉపాధి హామీ సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన లైవ్ టెలికాస్ట్ కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే దేశ ప్రగతికి అసలైన బలమని పేర్కొంటూ గ్రామాల్లో సంక్షేమం, మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.
గ్రామీణ భారతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాల పెంపు, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం



వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరవేయడమే వికసిత్ భారత్ గ్రామ అభియాన్ ప్రధాన లక్ష్యమని వివరించారు.
నందికొట్కూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో పయనించేలా తాను నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో తిరుపాలు, ఈవోఆర్డి సులోచన, ఏపీవో బి.జయంతి, అగ్రికల్చర్ ఏవో ఎం.వెంకట మహేశ్వర్ రెడ్డి, పాములపాడు పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, ఈసీ గౌస్, టిఏ లు ఎన్.స్వాములు, ఫయాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ లింగస్వామి, స్వామిదాసు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, మెట్లు, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న డీసీపీవో శారదను సస్పెండ్ చేయాలి: నంది విజయలక్ష్మి

**బాల్య వివాహాల నివారణలో ఐసీడీఎస్ శాఖ విఫలమైందని ఆరోపణ : చర్యలు లేకపోతే ఉద్యమానికి హెచ్చరిక**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**

జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి (డీసీపీవో) శారదను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆమె మాట్లాడుతూ, జిల్లాలో దాదాపు ఎనిమిదేళ్లుగా డీసీపీవోగా పనిచేస్తున్న శారదపై గతంలోనే అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ఉన్న అధికారి వాటిని ప్రోత్సహించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ఎమ్మిగనూరులో 13 ఏళ్ల మైనర్ బాలిక వివాహానికి సంబంధించిన పూర్తి సమాచారం అందించినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. బాల్య వివాహాలపై సమాచారం ఇచ్చిన ప్రతిసారీ ఐసీడీఎస్ అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒత్తిడి చేసిన తర్వాత మాత్రమే సంఘటన స్థలానికి వెళ్లి, బాల్య వివాహం





జరగలేదని తప్పుడు నివేదికలు ఇవ్వడం పరిపాటిగా మారిందని ఆరోపించారు. శారద వ్యవహారంపై ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆమెకు మరింత ప్రోత్సాహం లభించిందని విజయలక్ష్మి అన్నారు. ఇటీవల ఓర్వకల్లు మండలం గుడుంబాయి తండాలో మైనర్ బాలిక వివాహం జరుగుతుందని సమాచారం ఇచ్చినా అధికారులు దానిని అడ్డుకోలేకపోయారని, పైగా పాఠశాల టీసీ, జనన ధ్రువీకరణ పత్రాలు పరిశీలించిన అనంతరం కూడా వివాహాన్ని సమర్థిస్తూ మాట్లాడటం బాధాకరమని విమర్శించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి డీసీపీవో శారదపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అభివృద్ధి పనులపై సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ

**డైట్ విభాగం, వార్డుల బాత్‌రూమ్ మరమ్మత్తుల పరిశీలన**

**నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశం**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఆసుపత్రిలోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీల్లో భాగంగా డైట్ విభాగంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించిన ఆయన, రోగులకు అందించే ఆహారంలో నాణ్యతకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని సూచించారు. డైట్ విభాగ ఆధునీకరణ పనులను వేగంగా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పలు వార్డుల్లో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న బాత్‌రూమ్‌ల పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. రోగులకు ఇన్ఫెక్షన్లు సోకకుండా ఉండేందుకు వార్డుల్లోని వాష్‌రూమ్‌లను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా. పి. పద్మజ, డిప్యూటీ సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా. వి. పద్మజ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. వెంకటరమణ, డా. రామాంజనేయులు తదితర వైద్యులు, అధికారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమానికి పునాది

**వికాసిత్ భారత్‌జీ రామ్ జీ ప్రారంభం**

**రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్**





**అనంతపురం/గుత్తి, జూలై 2: (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి మండలం అబ్బేదొడ్డి గ్రామంలో గురువారం వికాస్ భారత్‌జీ రామ్‌జీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఎంపీడీవో ప్రభాకర్ నాయక్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ఆర్థిక భరోసాను కల్పిస్తున్న కీలకమైన పథకమని అన్నారు. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు జీవనాధారంగా ఈ పథకం నిలుస్తోందని తెలిపారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని పేర్కొన్నారు. ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన ప్రతి కార్మికుడికి పూర్తిస్థాయిలో ప్రయోజనం అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఉపాధి కోరిన ప్రతి కుటుంబానికి చట్టబద్ధంగా పని కల్పించడం, వేతనాలను సకాలంలో చెల్లించడం, పనుల్లో పారదర్శకత పాటించడం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెరిగితేనే శాశ్వత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఉపాధి హామీ పథకం అమలు విధానం, జాబ్ కార్డుల వినియోగం, పనుల కేటాయింపు, వేతనాల చెల్లింపు విధానం, కార్మికుల హక్కులు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, యువత, గ్రామ పెద్దలు, కార్మికులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా బాలల పరిరక్షణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం





**కర్నూలు (రిపబ్లిక్ న్యూస్ జూలై 2):**

జిల్లా బాలల పరిరక్షణ ఆధ్వర్యంలో ఈరోజు 02.07.2026 తేదీన నేల రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం కర్నూలు నగరంలో స్థానిక స్టాంటన్ పురం ప్రభుత్వ హైస్కూల్ లో విద్యార్థులలో ఆత్మహత్యల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా సామాజిక కార్యకర్త యన్.నరసింహులు మాట్లాడుతూ ముఖ్యంగా సమస్యలకు ఆత్మహత్య పరిష్కారము కాదని జీవితములో ఎదురయ్యే సవాళ్లను ధైర్యరంగా ఎదుర్కోకుంటూ ముందుకు సాగాలన్నారు. విదార్థి దశలో మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, చదువుల ఒత్తిడి, కుటుంబ సమస్యలు, నిరాశ, ఆందోళన వంటి కారణాలు మానసిక సమస్యలకు దారి తీస్తాయన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, స్నేహితులు లేదా అధికారులకు తెలియ చేసి వారి సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు, మరియు తల్లిదండ్రులు మందలించారని స్నేహితుల అవమానించారని పరీక్షలో ఫెయిల్ అయ్యామని మొదలైన సమస్యల వల్ల మానసిక ఒత్తిడి లోనే ఆత్మహత్యలకు పాల్పడడం సమస్యకు పరిష్కారం కాదని తెలిపారు ప్రశాంతంగా ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని మానసిక నిర్భరం కలిగి జీవించాలా ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు నెగిటివ్గా ఆలోచన చేయకుండా పాజిటివ్గా ఆలోచిస్టే సమస్యకు పరిష్కారం తెలుస్తుంది అన్నారు ముఖ్యంగా విద్యార్థులలో సెల్ఫ్ కాన్ఫరెన్స్ పెంపొందించాలంటే చదువుతోపాటు ఆటలు క్రీడలు యోగ, మెడిటేషన్ మొదలైనటువంటివి నిత్యజీవితంలో అలవాటు చేసుకోవడం వల్ల సెల్ఫ్ కాన్ఫిడెన్స్ లెవెల్స్ డెవలప్ అవుతాయిన్నారు. .ముంక్యంగా కొంత మంది విద్యార్థులు పరిక్షల సమయములో పరిక్షల భయముతో మరియు పరీక్షలలో ఫెయిల్ అయినప్పుడు ఆత్మహత్య లకు పల్బడడము జరుగుతుంది ఆది సమస్య కు పరీక్షపరిష్కారము కాదు. చదువును ఇష్టంతో చదువుతూ మరియు ఒక్క ప్లాన్ ప్రకారం లేదా ఒక్కగోలు పెట్టుకొని చదువుతే విజయము సాధించవచన్నారు. విదార్థులలో సమస్యలు మనసులో దాచుకుంటే అవి ఆందోళనకు దారి తీస్తాయన్నారు. మరియు కౌన్సిలర్ ఎ.నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలల హక్కులకు,బాలల రక్షణకు భంగము కలిగినప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమేన్ హెల్ప్ లైన్ 181, ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ 100,112 మొదలైన హెల్ప్ లైన్ నెంబర్లకు సమస్యలను తెలియ చేసి పరిష్కరించుకోవాలనీ వారికి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దేశముఖచిత్రాన్ని మార్చే పథకం రైల్వే కోడూరు లో ప్రారంభం





**రైల్వే కోడూరు జూలై 2 రిపబ్లిక్ న్యూస్.**

భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే విబిజి రాంజీ పథకాన్ని రెండోసారి ఏపీ రాష్ట్రంలోని రైల్వేకోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లి మంగపేట సమీపంలో గురువారం కేంద్ర రాష్ట్ర మంత్రులచే ప్రారంభించడం రాష్ట్రానికే ఎంతో గర్వకారణమని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు, గురువారం కూడా చైర్మన్ ముక్కారూపనందరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వి బి జి రాంజీ పథకం ప్రారంభ కార్యక్రమనికి ఏపీ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన ఈ పథకం భారతదేశానికి ముఖచిత్రాన్ని మరిస్తే ఏపీ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ అవుతుందని ఆయన తెలిపారు గతంలో ఇదే పథకాన్ని నరేగా అని పిలిచేవారు దానిని భారత ప్రధాని దేశ ముఖచిత్రాన్ని మార్చేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి విబిజి రాంజీ అనే పేరు పెట్టి భారతదేశం అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నారు అన్నారు గతంలో ఉపాధి కూలీలకు వంద రోజులు మాత్రమే పని దినాలు కల్పించి అందులో 90 శాతం కేంద్రం 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం కూలీలు ఆదుకునేందుకు నిధులు కేటాయించెదన్నారు అయితే ప్రస్తుతం ప్రధాని ప్రవేశపెట్టిన ఈ కొత్త పథకంలో కేంద్రం 60 శాతం ఇస్తే రాష్ట్రం 40% వాటా ఇచ్చి వందరోజుల పనిని 180 రోజులకు పెంపు చేయడం జరిగిందన్నారు ఇదే కాకుండా భూములు లేని నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ కులాల వారికి ఈ పథకం ఎంతో చేయూతనిచ్చి భృతి కల్పించడం జరుగుతుందన్నారు, దీంతో ఏడాది పాటు పేద కూలీలకు పండుగే అన్నారు గతంలో విధంగా ఈ పథకం పనులు అవినీతిమయం కాకుండా ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఈ పనులు డిజిటల్ ద్వారా ఆధార్ అనుసంధానంతో జియో ట్యాగ్ ఉపయోగించి పనులు చేపట్టి న్యాయం చేయడం జరుగుతుందన్నారు ఒకరోజు కూడా కూలీలు ఖాళీగా ఉండకుండా ఏ పనులైనా ఎక్కడైనా చెరువులు కుంటలు కాలువలు ఇతరత్రా పనులు కూడా చేసేందుకు వీలుంటుంది అన్నారు, ఇప్పటికే రాష్ట్రంలో ఈ నిధుల ద్వారా సుమారు 7వేల కిలోమీటర్లు సీసీ రోడ్లు, వేల కిలోమీటర్ల మట్టి రోడ్లు కూడా ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో ఈ రెండు సంవత్సరాల్లో వేయడం జరిగినది అన్నారు, దీనికిగాను 11వేల కోట్ల రూపాయలు పైగా నిధులు కేటాయించి ఖర్చు చేయడం జరిగినది అన్నారు ఇందులో కేంద్రం వాటా 7000 కోట్లు అయితే రాష్ట్ర ప్రభుత్వం 4000 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు, ఈ అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేసి ఆదర్శంగా నిలిచారన్నారు ఇదే కాకుండా 2024 ఆగస్టు 23 ఒకేసారి 1326 గ్రామా లకు సంబంధించి ఒకేరోజు సమావేశం ఏర్పాటు చేసి దేశంలోనే గొప్ప పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా తను పేరు పొందడమే కాకుండా రాష్ట్రానికి కూడా దేశంలోనే రెండవ స్థానాన్ని సంపాదించి పెట్టిన ఘనత కూడా సాధించడం పవన్ కళ్యాణ్ కి దక్కిందన్నారు వచ్చే ఏడాది రాష్ట్రంలో గోదావరి పుష్కరాలు జరుగుతాయి అన్నారు అంతకుముందే పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా పూర్తిచేసి దేశానికి అంకితం చేస్తామని తెలిపారు మంగంపేట వెరైటీస్ గనులు ఇంతవరకు ప్రపంచ స్థాయిలో పేరొందితే ఈరోజు అంతకుమించి జాతీయస్థాయిలో ముఖచిత్రాన్ని మార్చే వివిజి రాంజీ పథకాన్ని కూడా మంగంపేటలో ప్రారంభించడం ప్రారంభించు అంతకంటే గొప్ప అదృష్టం రైల్వే కోడూరు నియోజకవర్గం లోని మంగపేటకి ఈ ఘనత దక్కడం గర్వకారణం అన్నారు, అదేవిధంగా రైల్వేకోడూరుకు గాలేరు నగిరి పనులను కూడా తీసుకొచ్చేందుకు ఎన్ డి ఏ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు, రాయలసీమలోనే ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న స్టీల్ ఫ్యాక్టరీని 2028 ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని సభా ముఖముగా హామీ ఇచ్చారు విదేశాల నుండి ఎంతోమంది పెట్టుబడిదారులను ఏపీ రాష్ట్రానికి తీసుకొచ్చి వారి నుంచి అనేక నిధులు పెట్టించి పరిశ్రమలు స్థాపించడం జరిగిందన్నారు విశాఖలోని ఉక్కు పరిశ్రమను నిలబెట్టి రైల్వే జోన్ కూడా తేవడం జరిగిందన్నారు కర్నూలు జిల్లాలో గతంలో ఉన్న స్వర్ణ గిరిని జొన్నగిరిగా మార్చడం జరిగిందన్నారు రాయలసీమ గా ఉన్న రాయలసీమను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేను కలిసి రతనాలసీమగా మార్చేందుకు కంకణం కట్టుకున్న మన్నారు ఇందులో భాగంగానే కర్నూలు జిల్లాలోని స్వర్ణగిరి ప్రాంతంలో బంగారు ధనులను ప్రారంభించి తిరిగి ప్రస్తుతం ఉన్న జొన్నగిరి పేరును తొలగించి చేయడం జరిగింది అన్నారు, ఉత్తరాంధ్రలో గూగుల్ డేటా సెంటర్ తీసుకురావడం జరిగిందన్నారు, రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ప్రజలు నాయకుల కోరిక మేరకు ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేస్తామన్నారు అదేవిధంగా ఏ పీ ఎం డి సి ఆధ్వర్యంలో చిట్వేలి మండలంలో పాఠశాలను నిర్మించేందుకు 8 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసామన్నారు అదేవిధంగా అనంతరాజుపేటలోని అప్ప జ్యూస్ ఫ్యాక్టరీ తిరిగి పునరుద్ధరించేందుకు పది కోట్ల రూపాయలు మంజూరు చేసి నియోజకవర్గ ప్రజల కోరికలను తీర్చడం జరిగిందన్నారు రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ అంటే ఇష్టం అన్నారు ఈ నియోజకవర్గ అభివృద్ధి పట్ల కూడా మా ఇద్దరి ఆకాంక్ష మీరు చూపిన అభిమానం కంటే పది రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపారు, అంతకుముందు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏపీ రాష్ట్రంలో ఏర్పడింది రెండు సంవత్సరాలు పూర్తయింది ఈ సమయంలోనే ఏపీ రాష్ట్రంలోనే పంచాయతీల అభివృద్ధి కోసం వేల కోట్ల నిధులు వెచ్చించి నగర, మేజర్ పంచాయతీలు మొదలుకొని మైనర్ చిన్న పంచాయతీల వరకు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు రాబోయే రెండేళ్లలో ఏపీ రాష్ట్రంలోని పంచాయతీలకు అన్ని వసతులు కల్పించి అభివృద్ధి చేసి దేశంలోని ఏపీ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు, ఇప్పటివరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏపీ రాష్ట్రానికి అభివృద్ధి కోసం అడిగిన పనులన్నీ చేసేందుకు కావలసినంత నిధులు కూడా కేంద్రం నుంచి అందజేస్తున్న రన్నారు, ప్రధాని మోడీ సహకారంతోనే ఇప్పటివరకు రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ముందు ముందు కూడా మరింత అభివృద్ధికి కేంద్ర సహకారం ఉంటుందని కూడా ఆయన తెలియజేశారు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ భారతదేశంలో మామ అని పిలిస్తే పలికే దేవుడు లాంటి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ అని పవన్ కళ్యాణ్ అందుకే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభకు వచ్చిన రాష్ట్ర ప్రజలందరినీ మామ అనే పిలిపించడం కూడా జరిగినదని తెలియజేశారు రాష్ట్రానికి అడిగినన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరించి నిధులు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాస్వన్ ,రోహిత్ కన్సల్, సత్య కుమార్ యాదవ్,అనగాని సత్య ప్రసాద్, జనసేన శాసనసభ్యులు అరవ శ్రీధర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర, ఎస్పి ఎల్ సుబ్బరాయుడు, ఆర్డీవో రామ్మోహన్, ఓబులవారిపల్లి తాసిల్దార్ సిద్దేశ్వర రావు ఎండిఓ ఎం వి ఎన్ రాజేంద్ర, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# రూ.5 పెంపుతో కూలీలను అవమానించారు

**వీబీజీ రాంజీ కూలీలకు అత్యల్ప వేతనాలు**

**ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ దగా పాలన -మాజీ ఎంపీ తలారి రంగయ్య**



**అనంతపురం క్రైమ్, జూలై 02,(రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్‌లో వీబీజీ రాంజీ కూలీలకు దేశంలోనే అత్యల్ప వేతనాలు అమలవుతున్నాయని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. కూలీల దినసరి వేతనాన్ని కేవలం రూ.5 మాత్రమే పెంచడం వారి శ్రమను అవమానించి నట్లేనని విమర్శించారు. గురువారం వైయస్సార్సీపి ప్రధాన కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ ప్రజలు, రైతులు, కార్మికుల సంక్షేమాన్ని కాపాడాల్సిన కూటమి ప్రభుత్వం వారిని పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో సుమారు 47 లక్షల రేషన్ కార్డుదారుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు.సినిమా టికెట్ల ధరలు పెంచడంలో చూపిన చొరవ కూలీల వేతనాల పెంపులో కనిపించలేదని పేర్కొన్నారు. సంపద సృష్టించడమే కాకుండా దానిని పేదలకు సమానంగా పంచే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.మూడు పార్టీలతో ఏర్పడిన ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడంలో విఫలమైందని, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం, అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరమని, లేకపోతే అధికార పక్షాల అరాచకాలు పెరిగే ప్రమాదం ఉందని తలారి రంగయ్య అన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో వీబీజీ రాంజీ కూలీలకు అత్యల్ప వేతనాలు ఉన్నాయని పేర్కొంటూ, వెంటనే వేతనాలను గణనీయంగా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజలకు మేలు చేయలేని ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆరోపించిన ఆయన, కూలీలు, రైతులు, పేదల సంక్షేమానికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది

**చామలూరు రాజగోపాల్**

**దళితుల రక్షణ కోసం ప్రజాభిప్రాయ, సంతకాల సేకరణ**

**ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారా**



**అనంతపురం క్రైమ్, జూలై 02,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, శాంతిభద్రతలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ప్రజలు భయాందోళనల మధ్య జీవించే పరిస్థితులు ఏర్పడ్డాయని వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ ఆరోపించారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలు, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రజాభిప్రాయ సేకరణతో పాటు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పోలీస్ స్టేషన్లలోనే ప్రాణరక్షణ కోరిన వారి శవాలు బయటకు వస్తున్నాయని ఆరోపిస్తూ, ఇలాంటి పరిస్థితులు ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చేవని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, విభిన్న అభిప్రాయాలను అణిచివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.సామాజిక కార్యకర్త రావణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే ఆయనపై కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును హరించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసినట్లు పేర్కొన్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ప్రజాప్రతినిధులు సంయమనంతో మాట్లాడాల్సిన అవసరం ఉందని, అభ్యంతరకర వ్యాఖ్యలు ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమని అన్నారు.రాష్ట్రంలో దళితులపై అవమానాలు, దాడులు పెరుగుతున్నాయని రాజగోపాల్ ఆరోపించారు. క్రాంతి కుమార్ మరణానికి సంబంధించిన వాంగ్మూలం ఇచ్చినప్పటికీ ఒక్క దళిత ఎమ్మెల్యే కూడా వారి కుటుంబాన్ని పరామర్శించకపోవడం విచారకరమని, దళితుల ప్రాణాలకు విలువ లేదా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రజలదేనని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకుడు ప్రభుదాస్ మాట్లాడుతూ, మాజీ మంత్రి శైలజానాథ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి చూపిస్తామని తెలిపారు.

# రాయదుర్గంలో ప్రోటోకాల్ ఉల్లంఘన

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు**

**అభివృద్ధి పనుల్లో అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్**

**అనంతపురం / రాయదుర్గం, జూలై 02,(రిపబ్లిక్ న్యూస్):**
రాయదుర్గం మండలంలో బుధవారం నగరవనం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆరోపించారు. ఎమ్మెల్యే తనయుడు కాల్వ భరత్ నగరవనాన్ని ప్రారంభించడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. వనాన్ని ప్రారంభించే అధికారం ఆయనకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తనయుడు అయితే ఏమైనా చేయొచ్చా.. అధికారులు మొద్దు నిద్రలో ఉంటూ ప్రోటోకాల్ కు



తూట్లు పొడుస్తున్నారని ఆయన హెచ్చరించారు. నగరవనం పనుల్లో అవినీతికి పాల్పడిన దామోదర్ రెడ్డి, రామాంజనేయులు పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు ఉండగా ఏ అధికారంతో ఎమ్మెల్యే తనయుడితో ప్రారంభోత్సవం నిర్వహించారని ప్రశ్నించారు. రాయదుర్గంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నా ఉన్నతాధికారులు స్పందించకపోవడం విచారకరమని అన్నారు. నగర వనం అభివృద్ధికి రూ.2 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నారని, ఆ నిధులు ఏ పనులకు ఎంత మేర వినియోగించారో ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. నగరవనం అభివృద్ధి పనుల్లో అక్రమాలు, అవినీతి జరిగాయని ఆరోపిస్తూ, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.ప్రోటోకాల్ ఉల్లంఘనపై సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తున్న దామోదర్ రెడ్డి, రామాంజనేయులుపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తన నియోజకవర్గంలో ప్రోటోకాల్ అమలు విషయంలో బాధ్యత వహించాలని, నగరవనం పనుల వ్యయ వివరాలను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆధారాలతో ప్రజలకు వెల్లడించాలని అన్నారు.అక్రమాలపై అధికారులు, ఎమ్మెల్యే స్పందించకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి దృష్టికి అంశాన్ని తీసుకెళ్తామని, అక్కడ కూడా స్పందన లేకుంటే న్యాయపరంగా ముందుకెళ్లి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చిందనూరు నాగరాజు హెచ్చరించారు.

# లారీతో చంపే కుట్ర

**తృటితో తప్పిన ప్రమాదం -నారా లోకేష్ పథకం ఫెయిల్యూర్**

**పరిటాల సునీత, అమీలినేని పై తోపుదుర్తి ఫైర్**



**అనంతపురం క్రైమ్, జూలై 02,(రిపబ్లిక్ న్యూస్):**
కూటమి ప్రభుత్వ నాయకులు అరచకాలు చేస్తున్నారని అయితే తనను అంతమొందించాలని చూస్తున్నారని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ పథకం ఫెయిల్యూర్ అయింది అని, అయితే పరిటాల సునీత, అమీలినేని సురేంద్రబాబు తనను అంతం అందించేందుకు ప్రధానంగా వారి హస్తం ఉందన్నారుఈ సందర్భంగా గురువారం వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

**టిప్పర్ లారీతో తన వాహనాన్ని ఢీకొట్టే ప్రయత్నం జరిగింది**

ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మే 14 తర్వాత నారా లోకేష్ అనంతపురం పర్యటనకు వచ్చిన నాటి నుంచి తనను లక్ష్యంగా చేసుకుని రాజకీయ కక్షసాధింపు చర్యలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. మీడియా సమావేశంలో ఆయన వరుస సంచలన వ్యాఖ్యలు చేస్తూ అధికార ప్రభుత్వంపై, పోలీసు వ్యవస్థపై విమర్శలు గుప్పించారు.తన భద్రత కోసం ఉన్న గన్‌మెన్‌లను తొలగించారని, అక్రమ కేసులు బనాయించడం, తన కుటుంబ సభ్యులను వేధించడం, రాజకీయ ప్రత్యర్థులను జైలుకు పంపించడం వంటి చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు.తగరకుంట కొండారెడ్డి మర్డర్ కేసులో పరిటాల సునీత తమ్ముడు, వారి చిన్నాన్న ఎల్ నారాయణ, ముద్దాయిలు అని వారిని శిక్షల నుండి తప్పించడానికి నారా లోకేష్ ఆడుతున్న నాటకం అని అన్నారు.ప్రొద్దుటూరు నుంచి వస్తున్న సమయంలో సీ.బండమీదపల్లి సమీపంలో టిప్పర్ లారీతో తన వాహనాన్ని ఢీకొట్టే ప్రయత్నం జరిగిందని, తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డానని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని, ఇందులో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్రబాబు హస్తం ఉందన్నారు.

**ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు .. ఎదురొడ్డి నిలబడతాం**

అందులో భాగంగా లారీలతో హత్యాయత్నాలు చేయొచ్చు ..గన్‌మెన్‌లను తొలగించొచ్చు .. కేసులు పెట్టొచ్చు .. మా అన్నను జైలుకు పంపొచ్చు కాక, కానీ ప్రజల కోసం పోరాటాన్ని ఆపలేరు. ఖబర్దార్ నారా లోకేష్ కక్షసాధింపు రాజకీయాలకు భయపడేది లేదు అని వ్యాఖ్యానించారు. నీ దుర్మార్గాలను ఈ మూడేళ్లు ఎదుర్కొంటాం అని హెచ్చరించారు. మూడేళ్ల తర్వాత మా జగనన్న సీఎం అవుతాడు అని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహేశ్వర్ రెడ్డి ఆత్మహత్య, ఇళ్ల నిర్మాణం,అక్రమ కేసులు, లారీ తో హత్య ప్రయత్నం చేసిన వాటిని కూడా సిబిఐ విచారణకి ఇస్తాం అని తెలియజేశారు. ఆరోజు మీరు బోన్ లో కూర్చోవాల్సిన పరిస్థితి వస్తాది గుర్తుపెట్టుకో అంటూ హెచ్చరించారు. పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు ఎవ్వరైనా సరే ఐ డోంట్ కేర్ అన్నారు. జగన్, జనం మా వెంట ఉన్నారు వారి ధైర్యంతోనే ముందుకెళ్తాం అని సూచించారు.
మహేశ్వరరెడ్డి మరణం కేసులో కూడా అనేక సందేహాలు ఉన్నాయని, ఫోరెన్సిక్ నివేదికలు, కాల్ డేటా, వీడియోలపై సమగ్ర విచారణ జరగాలని కోరారు. ఈ కేసులో ప్రచారంలో ఉన్న వ్యక్తిగత ఆరోపణలు, సంబంధాలపై పోలీసులు ఎందుకు ఒకే కోణంలో దర్యాప్తు చేస్తున్నారని ప్రశ్నించారు.ఇటీవల జరిగిన పలు ఘటనల్లో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. విజయవాడలో జరిగిన ఘటనలు, ఇతర మరణాలపై కూడా సమగ్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. తనపై జరుగుతున్న ప్రతి ఘటనకు బాధ్యులపై భవిష్యత్తులో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం మారిన తర్వాత అన్ని అంశాలపై సీబీఐ విచారణ కోరుతామని ప్రకటించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎలాంటి బెదిరింపులకైనా ఎదురొడ్డి నిలబడతాం అని తోపుదుర్తి స్పష్టం చేశారు.
అదే సమయంలో ప్రభుత్వంపై ఇళ్ల నిర్మాణం, భూముల ఆన్‌లైన్ నమోదులు, అభివృద్ధి పనుల నిలిపివేత వంటి అంశాలపైనా తీవ్ర విమర్శలు చేశారు.

# అంకితభావంతో సేవలందిస్తేనే గుర్తింపు

**డీ.పీ.ఆర్.ఓ. బాలకొండయ్య**



**అనంతపురం సంక్షేమం, జూలై 02, (రిపబ్లిక్ న్యూస్):**
విధి నిర్వహణలో అంకిత భావంతో శాఖపరమైన విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య తెలిపారు.గురువారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా బత్తల ఆంజనేయులు వివిధ హోదాల్లో సుదీర్ఘ కాలంగా పనిచేసి గత రెండు రోజుల ముందు పదవి విరమణ చేసిన సందర్భాన్ని పున స్కరించుకొని సమాచార శాఖ అధికారులు, ఉద్యోగ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు.

**మీడియా సేవలు అందించడంలో ఆయన పాత్ర కీలకం**

ఈ సందర్భంగా డిఐపిఆర్ఓ బాల కొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి కి పదవి విరమణ అనేది సహజమని ప్రభుత్వ సర్వీస్ కాలంలో ఆయా శాఖలకు సేవలు అందించిన విధి నిర్వహణ పనులే వారికి తగిన గుర్తింపు స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు.
విధుల్లో నిబద్ధత, అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు.
పదవి విరమణ చేసిన ఆంజనేయులు సమాచార శాఖ కు అందించిన సేవలు ప్రశంసనీయమైనవని , సమయపాలనతో శాఖపరమైన సేవలు అందించి ఈ శాఖ అభివృద్ధికి తనవంతు గా వృత్తిపరమైన సేవలు అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాల కు, మీడియా సమన్వయ సేవలు అందించడంలో ఆయన ఎంతో బాధ్యతగా కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు. సహ ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అధికారులకు, సిబ్బందికి సహకరించారని పేర్కొన్నారు. అనంతరం పదవి విరమణ చేసిన ఆంజనేయులుకు ఆత్మీయ సత్కారం చేసి ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఎ పి ఆర్ ఓ ఫక్రుద్దీన్, సూర్యనారాయణ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, టైపిస్టులు సుహాసిని ,దామోదర్ రెడ్డి అసిస్టెంట్ చాంద్ భాషా , కార్యాలయపు సిబ్బంది కోటప్ప, కిరణ్, కమల్, రాజారావు, భాస్కర్ కాసిం, అమ్మని, శైలజ, గంగా పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చాలి

**- వ్యవసాయ కళాశాలలో ఘనంగా కాలేజ్, హాస్టల్ డే వేడుకలు - ఉర్రూతలూగించిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు**








**మహానంది, జూలై 2, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది వ్యవసాయ కళాశాల అభివృద్ధికి రూ. కోటి నిధులను విశ్వ విద్యాలయం కేటాయించిందని, అందులో భాగంగా రూ. 75లక్షలతో ఎగ్జామినేషన్ హాల్, రూ.25 లక్షలతో బాలికల హాస్టల్ నిర్మించనున్నట్లు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం డీఏఎస్ఏ డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. మహానంది వ్యవసాయ కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్యామ్ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కళాశాల డే, హాస్టల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులుగా వచ్చిన డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషి డబ్బే అవసరమని అనుకుంటాడని, కానీ ఆరోగ్యం, సంపద కంటే క్యారక్టర్ ఎంతో ముఖ్యమన్నారు. క్యారక్టర్ కోల్పోతే అన్నీ కోల్పోయినట్లే అని స్పష్టం చేశారు. నీరు, విద్యుత్ పొదుపు చేయాలని, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ జయలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. వ్యవసాయ విద్యను అభ్యసించేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ శ్యామ్ రాజ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుతూ తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చి వారి కష్టాలకు తగిన ఫలితం

ఇవ్వాలన్నారు. పిల్లల కోసం కష్టపడే తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ము చేయకుండా ఉన్నత స్థాయికి చేరాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి. కార్యక్రమంలో కళాశాల ఓఎస్ఏ డాక్టర్ వీరయ్య, వార్డెన్ డాక్టర్ విజయభాస్కర్, సీనియర్ అధ్యాపకులు జాన్సన్, అధ్యాపకులు డాక్టర్ గీతాశిరీష, డాక్టర్ మాధవి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ త్రివిక్రమ్ రెడ్డి, డాక్టర్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# వికసిత్ భారత్ బిల్డదాన్ -2025 రాష్ట్రస్థాయి కాంపిటీషన్ లో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మహతి, కృత్తిక, రాజేష్ ఆశీష్ లు సంయుక్తంగా రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక**

**కలెక్టరేట్ కార్యాలయంలో విద్యార్థులను అభినందించిన అదనపు కలెక్టర్ నగేష్**




**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 2 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
వికసిత్ భారత్ బిల్డదాన్ –2025 రాష్ట్రస్థాయి కాంపిటీషన్ లో ఆన్లైన్ లో నిర్వహించగా తెలంగాణ రాష్ట్రం నుండి మూడు ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక చేయగా అందులో ఒక ప్రాజెక్టు మన జిల్లా లోని గీతా స్కూల్ తూప్రాన్ విద్యార్థులు మహతి కృత్తిక రాజేష్ ఆశీష్ లు సంయుక్తంగా రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికై నందున గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో విద్యార్థులను అదనపు కలెక్టర్ నగేష్ అభినందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభావంతులైన విద్యార్థుల వారి అపూర్వ మేధాశక్తి వెలకట్టలేనిది అన్నారుప్రతిభా పాటవాలకు పదును పెట్టి ఆన్లైన్లో ప్రాజెక్టు తయారు చేసి జాతీయస్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. వీరికి 25వేల నగదు పురస్కారం అందజేయబడుతుందన్నారు ఇదే స్ఫూర్తితో మిగతా విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, సివిల్ సప్లై అధికారులు నిత్యానందం, జగదీశ్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనమూర్తి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మరియు ఉపాధ్యాయులు రాజేశ్వర్ లు పాల్గొన్నారు

# జోగిపేటలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 2( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
15 వ వార్డులో కంపుకొడుతున్న డ్రైనేజీ వ్యవస్థ ను మార్చాల్సిన పరిస్థితి ఉంది వర్షాలు విరివిగా పడుతున్న కారణంగా వార్డులో ఉన్న ప్రతి గల్లీ లో మోరిలను శుభ్రంగా ఉంచడమే మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది పని కాబట్టి ఇలాగే ప్రతి వార్డులో ఉన్న డ్రైనేజీ ని క్లీనింగ్ చేయాల్సిన పని సిబ్బంది ధీ కాబట్టి వాళ్ళ పనిని శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ సిబ్బంది తో పనిని సక్రమంగా చేయిస్తున్నందుకు చాలా సంతోషం వర్షాకాలం కారణంగా ఏ వ్యాధులు రాకుండా వార్డు ప్రజలకు దోమల మందు ను కొట్టించడం జరుగుతుంది

# ఆబేద్ అల్లుని జన్మదిన వేడుకలు ఘనంగా





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 2(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీజేవైఎఫ్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆబేద్ అల్లుని జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా టీజేవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, జిల్లా సభ్యులు, అందోల్ నియోజకవర్గ యూనియన్ సభ్యులు చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
ఈ వేడుకలో పలువురు నాయకులు, సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మెయిన్ పైప్ లైన్ లీకేజ్ కారణంగా ఈరోజు అందోల్ మెదక్ పలు గ్రామాల్లో నీటి సరఫరా బంద్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 2( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
పెద్దరెడ్డిపేటలోని 90 ఎం ఎల్ డి డబ్ల్యూటీపి నుండి రాయపహాడ్ 1200కే ఎల్ ఓ హెచ్ బి ఆర్ కు వెళ్లే 1100 ఏం ఏం డి ఐ ట్రంక్ మెయిన్ పైపులైన్‌లో లీకేజీ కారణంగా, ఈ రోజు (మెదక్ నియోజకవర్గం పరిధిలోని) పాపన్నపేట, మెదక్, హవేలీ ఘన్‌పూర్, రామాయంపేట, నిజాంపేట, శంకరంపేట–ఆర్ మరియు నర్సింగి, అలాగే (అందోల్ నియోజకవర్గం పరిధిలోని) అల్లాదుర్గ్ మరియు టేక్మల్ మండలాలకు నీటి సరఫరా నిలిపివేయబడుతుంది..కావున, ఆయా మండలాల గ్రామ పంచాయతీ సర్పంచులు మరియు కార్యదర్శులు ఈ రోజుకు స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని కోరడమైనది.

# గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో గ్రామసభ...





**అనంతపురం /గుంతకల్ జూలై 02( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుంతకల్ మండలం కసాపురం గ్రామంలో రంగయ్య స్వామి మఠం నందు గ్రామ సభ నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో గృహ రుణాల కోసం అప్లై చేసుకున్నవారు మరియు ఎలిజిబుల్ లిస్టులో పేరు వచ్చినవారు కచ్చితంగా గృహ నిర్మాణం చేసుకోవాలని అసిస్టెంట్ ఇంజనీర్ సునీత తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి సుబ్బారాయుడు అలాగే ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి బీమా, ఇంజనీర్ అసిస్టెంట్ జాయిద్ టిడిపి నాయకులు కందుల ప్రసాద్ రెడ్డి, పూల ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, లిగల్ వాలంటీర్ కె ఎస్ లాల్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దర్శనం గంగాధర్ అంతిమ యాత్రలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జులై 2 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకుడు సిరిసిల్ల జిల్లా మాజీ కార్యదర్శి దర్శనం గంగాధర్ గారు మధ్య రాత్రి అనారోగ్యంతో మరణించగా ఈ రోజు మధ్యహ్నం రుద్రంగి లో జరిగిన అంతిమ యాత్ర లో బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం స్థానిక నాయకులతో కలిసి గంగాధర్ అన్న అంతిమయాత్రలో పాల్గొని ఆయన పార్థివదేహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం గ్రామ వీధుల్లో జరిగిన అంతిమయాత్రలో పార్టీ నాయకులు ఆయన పై పాటలు పాడటం తో గ్రామస్థులు పార్టీ కార్యకర్తలు కన్నీటి పర్యంతమయ్యారు. నిషాని రామచంద్రం ఎనగందుల వెంకన్న మేకల మునీందర్ లు గంగాధర్ పాడే మోసాలు. ఉమ్మడి జిల్లా నుండి నాయకులు కార్యకర్తలు గంగాధర్ గారి చివరి చూపు కోసం తరలి వచ్చారు. పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారికి ధైర్యం చెప్పారు. అనంతరం రామచంద్రం మాట్లాడుతూ గంగాధర్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ముప్పై సంవత్సరాలు గా ఏ పార్టీ లోకి వెళ్లకుండా పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని అన్నారు. ఒక పక్క దొరల నియంతృత్వం కొనసాగుతుందని ఈ ప్రాంతంలో యువకులు మావోయిజం వైపు పోతుంటే సామాజిక పరివర్తన కోసం అంబేద్కరిజమే సరైనదని అందుకు బీఎస్పీ ఒక్కటే బహుజనుల మీద జరుగుతున్న వివక్ష దోపిడి దాడుల నుండి కాపాడుతుందని వివరించి ఎంతో మందిని బీఎస్పీ వైపు ఆలోచింప చేశారని గుర్తు చేశారు. బట్టు రామచంద్రం గజ్జేల అశోక్ లు పాడిన పాటలకు ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం ఆయన సంస్మరణ సభ కోసం ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం కోసం పార్టీ నాయకులు అందరు విరాళాలు అందించారు అందులో గౌ.,శ్రీ., అడ్వకేట్ నిషాని రామచంద్రం ఛీఫ్ జోన్ ఇంచార్జి అదిలాబాద్ గారుఆర్థిక సహాయం.5000 అందించారు 2)ఎనగందుల వేంకన్న గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 10003)బోయిని బాబు గారుకరీంనగర్ పార్లమెంటు ఇంచార్జి గారుఆర్థిక సహాయం.2000మరియుబహుజన్ సమాజ్ పార్టీ లిసీనియర్ నాయకులు అందరూ కలిసి ఆర్థిక సహాయం గా 130000ఇవ్వడం జరిగిందివిరాళాలు అందించిన వారిలో మేకల మునీందర్, స్వామి గౌడ్, రమేష్ చంద్ర నాయక్ దొబ్బల నరేష్ లు ఇంకా తదితర నాయకులు ఉన్నారు . అంతిమ యాత్ర లో బీఎస్పీ స్థానిక నాయకులు దయ్యాల ఉదయ్ , కట్కూరి శంకర్ కాదాసు మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వానికి రైతుల గోడు పట్టదా..?

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు బాబురావు యాదవ్



**అనంతపురం / గుంతకల్ జూలై 2 (రిపబ్లిక్ న్యూస్ )**
రైతుల సంక్షేమమే లక్ష్యమని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం, వాస్తవానికి రైతులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టేసింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం.

**సబ్సిడీ వేరుశనగ విత్తనాలు ఎక్కడ..?**
గత ఏడాది ఇదే సమయానికి రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉండేవి. కానీ ఈ ఏడాది ఇప్పటికీ ఒక్క గింజ కూడా అందించకపోవడంతో రైతులు ప్రైవేట్ దుకాణాల్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

**కందుల రైతులను పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం**
కందుల సాగు చేసే రైతులకు సబ్సిడీ విత్తనాలు అందిస్తామని చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. విత్తనాలు వేసే కీలక సమయం గడిచిపోతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.

**ఆర్ బి కె ల్లో ఎరువులు, పురుగు మందులు లేక రైతులకు కష్టాలు**
రైతు భరోసా కేంద్రాల్లో యూరియా, డి ఎ పి , ఇతర ఎరువులు, పురుగు మందులు అందుబాటులో లేక రైతులు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం వెళ్లి ప్రైవేట్ దుకాణాల్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతుల అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

**మా డిమాండ్లు**
–వెంటనే అన్ని రైతు భరోసా కేంద్రాలకు సబ్సిడీ వేరుశనగ, కందుల విత్తనాలను సరఫరా చేయాలి.
– అన్ని ఆర్ బి కె ల్లో సరిపడా యూరియా, డి ఎ పి ఇతర ఎరువులు, పురుగు మందులు తక్షణమే అందుబాటులో ఉంచాలి.
– ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆలస్యమైన సాగుతో నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం ప్రకటించాలి.
– రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలి.

వర్షభావం శాతం తక్కువ ఉండడటం వల్లనా విత్తనాలు సరిగా మొలకలు రాలేనందువలన ప్రభుత్వం వేంటనే స్పందించి రైతులు అందరికి ఇన్సూరెన్స్ క్లయిమ్ చేయాలనీ ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నాము. ఇన్సూరెన్స్ తప్పనిసరిగా వచ్చేవిధంగా ఏర్పాటు చేయాలాని డిమాండ్ చేస్తున్నాము.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎ పి ఎ ఐ ఎం ఎస్ 2.0 యాప్ ద్వారా రైతులు ఎరువులు కొనుగోలు చేసుకోవడానికి ఇబ్బంది గురివుతున్నారు. కావున వెంటనే ఈ యాప్ ని ఎత్తివేసి రైతులందరికి =దీఖ ద్వారా ఎరువులు, పురుగు మందులు అందేలా ఏర్పాటు చేయాలిని కోరుచున్నాము రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.

# సింగూర్ డ్యాం రిపేర్ పనులను పరిశీలించిన అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతికిరణ్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 2 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
సింగూర్ డ్యాం రిపేర్ పనులలో నాణ్యత కూడిన పనులు చేపట్టాల్సిన అధికారులు స్పష్టంగా దీని పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్టు అర్థమవుతుంది డ్యాం రిపేర్లలో జరుగుతున్న తీరను మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పరిశీలించి డ్యామ్ రిపేరు ఒకచోట ఉంటే ఇంకొక చోట పనులు జరుగుతున్నాయి. అంటే గాయం ఒక దగ్గర జరుగుతే కట్టు ఇంకో దగ్గర కట్టడం ఎంతవరకు సమంజసం, ఇసుకను కూడా శివంపేట బ్రిడ్జి దగ్గర నుండి తీసుకువస్తున్నారు అది నాణ్యతతో కూడిన ఇసుక లేకపోవడం గమనించి వారు మండిపడ్డారు దాదాపుగా సింగూర్ డ్యాం పనులు గత సంవత్సరం నుంచి మొదలు కావాల్సింది కానీ ఈ మూడు నెలల నుండి డ్యాం పనులు జరుగుతుండడం గమనార్హం ఇరిగేషన్ అధికారులు మరియు ప్రభుత్వం ఏం చేస్తుంది డ్యాం పనుల్లో నాణ్యత కూడిన ఇసుక వేయాలని వారు అన్నారు. గత సంవత్సరం గనుక డ్యాం పనులు మొదలైవుంటే ఈపాటికి ఆందోల్ నియోజకవర్గం లోని రైతులకు పంటలు వేసుకోవడానికి నీటిని నిల్వ ఉండేది కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు ఇంకా పనులు తీవ్ర స్థాయిలో జరగాలని వారు అన్నారు ఈ సంవత్సరమే కాకుండా వచ్చే సంవత్సరానికి అయినా రైతులకు పంటలు వేసుకోవడానికి నీటిని అందిస్తుందా...! పూర్తిస్థాయిలో డ్యాం రిపేర్ల పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఆయన వెంట పుల్కల్ మండల తాజా మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల విజయకుమార్, కృష్ణారెడ్డి, పుల్కల్ గ్రామం మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, సింగూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజు గౌడ్, రాయి పహాడ్ గ్రామ సర్పంచ్ రాజు, మాణిక్యం క్రాంతి సేన, ఎర్రోళ్ల పోచయ్య, బస్వాపూర్ మాజీ సర్పంచ్ విష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు ఇందూరీ మోహన్, కోదూరు గ్రామ సర్పంచ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.....

# గుడుంబాయి తండా బంజారాల ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ

## లంబాడి హక్కుల కోసం నిరంతరం పోరాటం గిరిజనుల గ్రామాలపై దృష్టి సాధించాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 2 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లాఓర్వకల్లుమండలం గుడుంబాయ్ తండా గ్రామంలో బంజారాల ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ.లంబాడి హక్కుల పోరాట సమితి 30 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాలలో ఉండే బంజారా లంబాడి ప్రజలు నివసించే తండాలలో లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ జెండా ఆవిష్కరణ ని నిర్వహించడం జరిగింది,
అందులో భాగంగా లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో గుడుంబాయి తండా నందు జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది,
ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు రాము నాయక్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లయ్య నాయక్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కైలాస్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు నాయక్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ గుండాల నాయక్ యువసేన నాయకులు గడ్డం వెంకటేష్ జూనియర్ నాయకులు తండా పెద్దలు మహిళలు యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఉన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు బెళయ నాయక్ మాట్లాడుతూ 25 సంవత్సరాల పోరాట ఫలితంగా మాతాండాలో మారాజ్యం మేము ఎంతమందిమో మాకు అంత వాటా అనే నినాదంతో చేసిన పోరాట ఫలితంగా రెండు రాష్ట్రాలలో 4000 పైబడి ప్రత్యేక గిరిజన సర్పంచులు గిరిజన పంచాయతీలు జరిగినవని అలాగే 40,000 పైబడి వార్డు మెంబర్లు అయ్యారని చెప్పారు అలాగే ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఆర్ కైలాస్ నాయక్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన బంజారా లంబాడి తండాలలో నివసించే జనాభాను ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాల వైపు తీసుకువెళ్లాలేరని బంజారా జాతికి సంబంధించిన ల్యాండ్ ని కూడా ప్రైవేటు కంపెనీలకు బలవంతపు ఆక్వేషన్ జరుగుతుందని మాట్లాడుతూ అలాగే ఈ మధ్యకాలం ఖండాలపై దాడులు ప్రత్యేకంగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు తండాలలో సారాయి వండుతున్నారని సారాయి తయారు చేయని కుటుంబాల వారిని కూడా ఇండ్లపై దాడులు చేస్తూ తాళాలు వేసిన ఇండ్లను కూడా పగలగొడుతూ తండాలలో ఇండ్లలో ఉండే గిరిజన మహిళలపై అసభ్యకర పదజాలంతో మాట్లాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని కైలాస్ నాయక్ చెప్పారు ,ఒకవేళ మీకు గిరిజన ప్రజలకు లంబాడి ప్రజలకు అభివృద్ధి పరిచే ఆలోచన ఉంటే మీరు ఎలాగైతే వైన్ షాపులో బార్షాపులని పేర్లపై లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి అర్జిస్తున్నారో అదే పనిని మా బంజారా లంబాడి తండాలలో బంజారా విస్కీగా బ్రాందీగా రమ్ముగా జిన్నుగా వైన్ గా తయారు చేసే మా కులవృత్తి కుల నైపుణ్యం అనేది మీరు మాకు రాష్ట్ర ప్రభుత్వము కుటీర పరిశ్రమగా బంజారా వైన్స్ పేరు పై మీరే ఇప్పప్పులను సప్లై చేసి మేము తయారు చేసే బంజారా వైన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి మాకు ఉపాధి అవకాశాలు రాజ్యాంగపరంగా కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు, భవిష్యత్తులో కచ్చితంగా రాజ్యాంగ పరి జీవించే హక్కులను కాపాడుకోవడానికి ప్రతి తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి జెండాను ఆవిష్కరిస్తామని తండా తండాలో జెండా ఆవిష్కరణ చేస్తూ మా హక్కులను కాపాడుకోవడానికి నిరంతరం పోరాటం చేస్తామని కైలాస్ నాయక్ చెప్పారు






ఈ కార్యక్రమంలో మాజీ రిటైర్డ్ పోలీసు అధికారి ఐఏఎస్ కె లక్ష్మణ్ నాయక్ ,అలాగే జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, బంజారా నాయకులు, గుండాల నాయక్ ,లంబాడి నాయకులు యోగేష్ నాయక్ , యువసేన కర్నూలు జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గడ్డం వెంకటేష్ నాయక్ జూనియర్ గారు మహిళలు పెద్దలు హాజరైనారు అలాగే ఈ కార్యక్రమంలో తండాలోని తండా ప్రెసిడెంట్ ను సెక్రెటరీ లంబాడి హక్కుల పోరాట సమితి సంఘం తరఫున సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది 30 సంవత్సరాల కేకును కూడా కట్ చేసి ప్రజలందరూ సమక్షంలో సంతోషంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు

# విబిజీ రాంజీ ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగు

**జిల్లాలో పకడ్బందీగా విబిజి రాంజీ అమలు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**వేతన దారులకు 125 రోజులు పని దినాలు**

**ఎమ్మెల్యే గౌరు చరిత**



**నంద్యాల బ్యూరో, జులై 02 (రిపబ్లిక్ న్యూస్):**
విబిజీ రాంజీ ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం పాణ్యం మండలంలోని మార్కెట్ యార్డు నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్యే గౌరు చరిత లు విబిజి రామ్ జి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూపేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే మంచి ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విబిజి రాంజీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదలకు ఉపాధి కలుగుతోందన్నారు.
నంద్యాల జిల్లాలో ఎండనకా వాననకా కష్టపడి పనిచేస్తున్న 2.50 లక్షల మంది ఉపాధి శ్రామికులు ఉన్నారని వీరు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, పొలాల్లో గట్లు వేయడం వాగులను క్లియర్ చేయడం చెక్ డ్యామ్లలో భూగర్భ జలాలు పెంచడం లాంటి ఎన్నో మంచి పనులు చేయడం వల్ల నంద్యాల జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. చెక్ డ్యాముల అభివృద్ధితో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం అభివృద్ధి చెందుతుందన్నారు. విబిజి రాంజీ ద్వారా100 రోజుల నుంచి ప్రస్తుతం 125 రోజుల పని దినాలు కల్పించడం జరిగిందన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% వాటాతో కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు. వేతనాలు సమయానికి వచ్చేటట్లుగా వి బి జి రామ్ జి చట్టం వర్తిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎలాంటి పనులు కావాలో ప్రజలు గ్రామసభల ద్వారా అడిగినట్లయితే గ్రామ సభ తీర్మానం చేసి ఆ పనులు చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యత జిల్లా కలెక్టర్ మరియు డ్వామా పిడి, ఎంపీడీవో ఈ ముగ్గురి పర్యవేక్షణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పేదలకు పనులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా గ్రామాలలో పైలట్ ప్రాజెక్ట్ గా మొదట రోడ్లు వేయడం జరుగుతుంది. అలాగే రైతుల అభ్యర్థనల మేరకు పొలాల్లో రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని మన జిల్లాను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.
అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూగతంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం విబిజి రాంజీ గా మార్చి పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా చేపడుతున్న పనులు నంద్యాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయన్నారు.
గ్రామాల అభివృద్ధికి సంబంధించి గ్రామ సభలో మీరు ఏ పని కావాలో కోరినట్లయితే అది మండల పరిషత్ కు వెళుతుంది వారు 14 రోజులలో ఆమోదించిన తర్వాత ఆ పని మనం చేసుకోవచ్చన్నారు. కొత్త పనులు కావాలంటే మండల పరిషత్ జిల్లా పరిషత్ ద్వారా ఆమోదింప చేసుకోవచ్చన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ నిర్దేశించిన కొలతల ప్రకారం ఇకనుంచి వేతన దారునికి 312 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మార్కెట్ యార్డ్ ఆవరణంలో మొక్కలు నాటారు. జిల్లాలోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు.





ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి రఘురాం, డ్వామా పిడి సూర్యనారాయణ, వి బి జి రాంజీ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో 03 న 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

**'వన్ మంత్ - ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ స్వీకరణ**



**నంద్యాల బ్యూరో, జూన్ 02 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా పరిపాలన చేపట్టిన "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా 3వ తేదీన మహానంది మండలంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహానంది మండలంలోని కమ్మ సత్రం హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. మహానంది మండల ప్రజలకు సంబంధించిన సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. మహానంది మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు: కలెక్టర్ డా. ఏ. సిరి

**డిప్యూటీ ఎంపీడీఓలు, ఈవోఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష ఇంటింటికి చెత్త సేకరణ, స్వచ్ఛత, తాగునీటి నిర్వహణపై ప్రత్యేక ఆదేశాలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా సక్రమంగా నిర్వహించకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో డిప్యూటీ ఎంపీడీఓలు, ఈవోఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.
గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు సూచనలు చేసినా విధుల్లో మార్పు కనిపించకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం, నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే (ఎస్ డబ్ల్యూపిసి) షెడ్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని, వర్మీ కంపోస్ట్ తయారీని ప్రోత్సహిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) భాస్కర్ పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



**బండి ఆత్మకూరు, జులై 02, (రిపబ్లిక్ న్యూస్):-**
బండి ఆత్మకూరు మండల పరిధిలోని పెద్ద దేవలాపురం గ్రామంలో ఈనెల 10 నుంచి 12 తేదీ వరకు మూడు రోజుల పాటు శ్రీ వరద రాజస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా ఆయన గ్రామ కమిటీ సభ్యులతో కలిసి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. గురువారం ఎమ్మెల్యే స్వగ్రామం వేల్పనూరు గ్రామానికి వెళ్లి అక్కడ అర్చకులు ఆశీర్వచనాలు అందించి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక ఆవిష్కరింపజేశారు. మూడు రోజులపాటు జరిగే ఈమహోత్సవంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు విన్నవించారు. వారి వెంట స్థానిక టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, డిష్ రామలింగం, ప్రసాద్, గ్రామ పెద్దలు రమణ నాయక్, బాల మద్దిలేటి, పెద్ద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు దరఖాస్తుల ఆహ్వానం



**అమరావతి ప్రతినిధి, జూలై 02,(రిపబ్లిక్ న్యూస్):**
హజ్–2027 యాత్రకు వెళ్లాలనుకునే ముస్లిం సోదర, సోదరీమణులు గడువులోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం. షకీల్ షఫీ కోరారు. భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్–2027 యాత్రకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు.
దరఖాస్తుల నమోదు జూన్ 22 నుంచి ప్రారంభమైందని, జూలై 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని వెల్లడించారు. అర్హులైన యాత్రికులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.రాష్ట్రానికి చెందిన యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్‌ను ఎంపిక చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని పొందే అవకాశం ఉంటుందని చెప్పారు.
దరఖాస్తుకు తెల్లటి బ్యాక్‌గ్రౌండ్‌తో ఉన్న పాస్‌పోర్ట్ సైజు ఫోటో, బ్యాంకు పాస్‌బుక్ కాపీ, సరైన చిరునామా రుజువు, అలాగే కనీసం 2027 డిసెంబర్ 31 వరకు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ తప్పనిసరిగా ఉండాలని వివరించారు.
హజ్ కమిటీ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో యాత్రికులు సురక్షితంగా, ప్రశాంతంగా హజ్ యాత్రను పూర్తి చేసుకునేలా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని షకీల్ షఫీ తెలిపారు.

# వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ తో గ్రామీణాభివృద్ధికి కొత్త దిశ

**125 పనిదినాలు, పెరిగిన వేతనాలతో గ్రామీణ శ్రామికులకు మరింత భరోసా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**










**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**
గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించడంతో పాటు సమగ్ర గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయని కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు తెలిపారు.
వెల్దుర్తి మండల కేంద్రంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్పథకానికి భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి పథకంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ పథకానికి 60 శాతం నిధులు కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. గ్రామీణ పేదలకు మరింత ఉపాధి కల్పించేందుకు పనిదినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం కీలక నిర్ణయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రామికులకు అమలవుతున్న వేతనాలు తెలంగాణ కంటే మెరుగ్గా ఉన్నాయని పేర్కొన్నారు.
కర్నూలు జిల్లా వెనుకబడిన ప్రాంతం కావడంతో అర్హులైన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డులు మంజూరు చేసి మరింత ఉపాధి కల్పించాలని జిల్లా అధికారులను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణాభివృద్ధికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు.
జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ, వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ కింద పనిదినాలను 125 రోజులకు పెంచడంతో పాటు పనితీరు ఆధారంగా రోజువారీ కూలీ గరిష్ఠంగా రూ.320 వరకు పొందే అవకాశం కల్పించామని తెలిపారు. పని చేసిన 15 రోజుల్లోపు వేతనాలు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని, ఆలస్యం జరిగితే 0.5 శాతం వడ్డీతో చెల్లించే నిబంధన ఉందన్నారు.జిల్లాలో ప్రస్తుతం 3.15 లక్షల జాబ్ కార్డులు నమోదై ఉండగా, వాటిలో 2.59 లక్షలు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయని తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ జాబ్ కార్డులను యాక్టివ్ చేసుకోవాలని సూచించారు. 'జలధారజలహారతి' కార్యక్రమం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందని, కోసిగి ప్రాంతంలో భూగర్భ జలాల మట్టం సుమారు 8 మీటర్లు పెరిగిందని వివరించారు.పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ, కొత్త పథకం ద్వారా గ్రామీణ శ్రామికులకు అదనంగా 25 రోజుల ఉపాధి లభిస్తోందన్నారు. జలధారజలహారతి పనులు జిల్లాలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమానికి ముందు తిరుపతి జిల్లా ముక్కవారిపల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జాతీయ స్థాయిలో ప్రారంభించిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అనంతరం కలెక్టర్ కేక్ కట్ చేసి శ్రామికులకు పంచి, ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించారు.
కార్యక్రమంలో డ్వామా పీడీ నరసింహారెడ్డి, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, శ్రామికులు పాల్గొన్నారు.

# పోలకల్ గ్రామంలో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**'ఎస్ఐఆర్' ఓటరు సర్వే తనిఖీ డిజిటైజేషన్ వేగవంతం చేయాలని ఆదేశాలు - రేషన్ షాపు పరిశీలన, కార్డుదారులతో నేరుగా మాట్లాడిన జేసీ**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 2)**
జిల్లాలోని సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పర్యటించి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డోర్–టు–డోర్ ఓటరు సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల చౌకధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, రేషన్ పంపిణీ తీరును సమీక్షించారు.
గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ డోర్–టు–డోర్ ఓటరు సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జాయింట్ కలెక్టర్, బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) పాటు స్థానిక ఓటర్లతో మాట్లాడారు. సర్వే నిర్వహణ,



ఫారమ్‌ల అప్‌లోడింగ్, యాప్ పనితీరుపై ఆరా తీసి, డిజిటైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని బీఎల్ఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం రేషన్ షాపును సందర్శించిన జేసీ, అక్కడి నిల్వలను పరిశీలించి రేషన్ కార్డుదారులతో నేరుగా మాట్లాడారు. బియ్యం, పప్పు తదితర నిత్యావసర వస్తువులు సకాలంలో, నాణ్యంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన సరుకులను సకాలంలో పంపిణీ చేయాలని రేషన్ డీలర్‌ను ఆదేశించారు.
జిల్లా పరిపాలన ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com